# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 14 , అక్టోబర్ 2024 | 16 పేజీలు


## శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం పాటుపడదాం



2లో.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

13 లో..



## వేములవాడలో వైభవంగా
# దసరా వేడుకలు

**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైభవంగా దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో 9 రోజులుగా దేవీ నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతి రోజు వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. 9వ రోజు శ్రీ మహాలక్ష్మి రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారిని అలంకరించారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం స్వామివారికి మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం గావించారు. అమ్మవారికి శ్రీ సూక్తం, శ్రీ దుర్గా సూక్తం ద్వారా లలితా సహస్ర నామ అష్టోత్తర సహిత పూజలు చేశారు. దసరా వేడుకల్లో భాగంగా ఉదయం ఆలయంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఆయుధ పూజ అనంతరం భక్తులకు స్వామివారి దర్శన ప్రవేశం కల్పించారు. అనంతరం 10గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు.

## ఈ విజయదశమి.. అందరి కుటుంబాల్లో
# వెలుగులు నింపాలి..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ ), ప్రభాతవార్త: తెలంగాణ గడ్డ.. పండుగలకు, పబ్బాలకు ప్రకృతి ప్రసాదించే సంస్కృతికి ప్రతిబింబమని, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఎక్కడెక్కడో సుదూర ప్రాంతాల నుండి పుట్టినిళ్లకు చేరుకుని, నాలుగు రోజుల పాటు ఒకరినొకరు కలుసుకుని, ఆప్యాయతలు, అనురాగాలు పంచుకుంటారని, పాత తీపి జ్ఞాపకాలను నెమరవేసుకుంటారని, ఈ విజయదశమి (దసరా) పండుగ వేడుకలు అందరి కుటుంబాలలో వెలుగులు నింపాలని హుజురాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు.



ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి 16లో..



## వైన్‌షాపుల
# కుమ్మక్కు



- ఏరులై పారుతున్న మద్యం
- బెల్టుషాపులకు జోరుగా మద్యం సరఫరా
- మద్యానికి చిద్రమవుతున్న పేద,మధ్యతరగతి కుటుంబాలు
- నిద్రావస్థలో అబ్కారీశాఖ
- దృష్టిసారించాలని ప్రజల వేడుకోలు

**పెద్దపల్లి బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మద్యం విక్రయాలు జోరందుకున్నాయి. జిల్లా లోని ప్రతీ మండల వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో అయిదు నుండి పదికి పైగా బెల్టుషాపుల్లో యదేచ్ఛగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. మండలకేంద్రంలో ఉన్న మూడు వైన్‌షాపుల్లో అబ్కారిశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో వారు కుమ్మక్కై బెల్టుషాపులకు జోరుగా మద్యం సరఫరా చేస్తున్నారు.

2లో..

## ఘనంగా రాంలీల
# ఉత్సవం

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణ కేంద్రంలోని రాంలీల మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన రాంలీల ఉత్సవంలో కరీంనగర్ స్వప్న, ప్రశాంత్, సందీప్, నృత్య బృందాలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ...





16లో..

# వైన్‌షాపుల కుమ్మక్కు

మొదటి పేజి తరువాయి..

దీంతో గ్రామాల్లోని కొందరు మద్యానికి బానిస కావడంతో కుటుంబాల్లో తగాదాలు చేసుకుంటున్నాయని, మరికొంతమంది మద్యలోనే అనారోగ్యంతో తనువు చాలిస్తున్నారు. మద్యానికి పేద, మద్యతరగతి కుటుంబాలు చింద్రమవుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని ప్రజలు రోజంతా కాయాకష్టం చేసి వచ్చిన కూలీ డబ్బులను మద్యం కోసం ఖర్చు చేయడంతో మద్యం మత్తులో కుటుంబాల్లో తగాదాలు చోటుచేసుకొని హత్యలకు దారితీసిన సంఘటనలు అనేకం ఉన్నాయని, విచ్చలవిడిగా మద్యం అమ్మకాలతో యువత, విద్యార్థులు సైతం చెడువ్యసనాలకు అలవాటు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వాహకులు వైన్‌షాపుల యజమానులతో కుమ్మక్కై ఎం.ఆర్.పి ధర కంటే అధికంగా ఒక్కో సీసాపై 20నుండి 40వరకు వసూలు చేస్తూ సామాన్యున్ని దోచుకుంటున్నారు.

**-నిద్రావస్థలో అబ్కారీ శాఖ:**

జిల్లా వ్యాప్తంగా మండల కేద్రాలతో పాలు గ్రామాలలో బెల్టుషాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నా అబ్కారిశాఖ అధికార యంత్రాంగం మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారు. వైన్‌షాప్ యజమానులు కుమ్మక్కై ఆటోలలో పలు గ్రామాల్లోని బెల్టుషాపులకు నిత్యం మద్యం తరలిస్తుంటే అబ్కారీశాఖ చర్యలు తీసుకోక పోవడంతో వారిరువురి మద్య ఎంతటి ఒప్పందాలు ఉన్నాయో అర్ధంచేసుకోవచ్చు. గ్రామాల్లో బెల్టుషాపుల నిర్వాహకులు ఒక్కో సీసాపై 40వరకు అధనంగా వసూలు చేస్తూ తమ జేబులు నింపుకుంటున్నా అబ్కారిశాఖ వారు కనీసం స్పందించకపోవడం శోచనీయం. వైన్‌షాపుల్లో సైతం దొరకని మద్యం బెల్టుషాపుల్లో దొరుకుతుండనడంలోనే అతిశయోక్తి లేదు. ఇప్పటికైనా అబ్కారిశాఖ అధికారులు బెల్టుషాపుల నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం పాటుపడదాం

విశ్వరుగు స్థానంలో భారత్‌ను ఉంచేందుకు
మోదీ చేస్తున్న కృషి ఫలించాలి

కరీంనగర్ పార్లమెంట్ సహా తెలంగాణ
అభివృద్ధిలో భాగస్వాములవుదాం

హిందూ బంధువులందరికీ దసరా శుభాకాంక్షలు

కేంద్ర హోంశాఖ సహయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

విజయదశమి పర్వదానాన్ని పురస్కరించుకుని శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆకాంక్షించారు. ఆదివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం ఆవరణలో బండి సంజయ్ కుమార్, పార్టీ నేతలు, భక్తులతో కలిసి శమీ పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హిందూ బంధువులందరికీ పవిత్రమైన శక్తివంతమైన విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికీ విజయాలు అందించాలి, స్వార్ధం, కల్మషం వీడి శక్తివంతమైన సమాజ నిర్మాణం కోసం అందరం కలిసి పనిచేద్దామని, కష్టసుఖాలను పంచుకుందాం, గతంలో జరిగిన మంచి చెడులను బేరీజు వేసుకుని మంచి జరిగేలా అమ్మవారిని వేడుకుందామన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో శక్తివంతమైన భారతదేశం నిర్మాణం కోసం చేస్తున్న కార్యక్రమాల్లో ఎలాంటి అవరోధాలు లేకుండా విజయం చేకుర్చాలని, భారతమాతను విశ్వగురు స్థానంలో ఉంచేదుకు మోదీ చేస్తున్న కృషి సహకారమయ్యేలా అమ్మవారి ఆశీస్సులందించాలని అన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్‌తోపాటు తెలంగాణ అభివృద్ధి చెందేలా అందరం కలిసి భాగస్వాములు కావాలన్నారు..

# నర్సంపేటలో ఘనంగా దసరా ఉత్సవాలు

## -అంగడి మైదానంలో రావణాసురవద

*నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

దసరా ఉత్సవాలను పురస్కరించుకొని నర్సంపేటలో రావణసురవద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ పాలకవర్గంతో పాటు అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముందుగా పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్సవాలకు సంబందించిన పూజా కార్యక్రమాల్లో భాగంగా ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమం లాగనే సోరకాయను బలిచ్చి, జమ్మిపూజ కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడి నుండి అంగడి మైదానానికి చేరుకొని రావణాసురునికి మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ రావణసురునికి నిప్పంటించి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ జోనా, ఇతర అధికారులు, కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ నల్ల మనోహర్‌రెడ్డిలతో పాటు సిఐ రమణమూర్తి, ఎస్ఐలు, పట్టణ ప్రముఖులు పలు పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

**-జమ్మిపూజను నిర్వహించిన గంగపుత్రులు....**

దసరా ఉత్సవాలలో భాగంగా వంశ పారంపర్య ఆచారంగా పట్టణంలో గంగపుత్ర సంఘం(బెస్తకులం) వారు ఘనంగా జమ్మిపూజను నిర్వహించారు. కొన్నేండ్ల నుండి వంశపారంపర్యంగా పూజకు మొదటగా జమ్మిచెట్టును తీసుకొచ్చే బాధ్యత గంగపుత్రులకు దక్కింది. పూజలు చేసిన అనంతరం గంగపుత్ర సంఘం బాధ్యులు మేళ తాళాలతో డప్పు చప్పుళ్లతో జమ్మి చెట్టును అంగడి మైదానానికి తీసుకుపోయి అయ్యగార్లచే శమీ పూజ నిర్వహించి ఆకులను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అద్యక్షులు గుంటి సంజీవ, ఉపాధ్యక్షులు ఎర్రబోయిన కిషన్, మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్, జినుకల నరేందర్, మేరుగు సత్యనారాయణ, జీజుల సాగర్, ఎదురబోయిన శ్రీనివాస్, ఏఎస్ఆర్ స్వచ్చంద సంస్థల బాధ్యులు ఎర్రబోయిన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో...**

మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో రావణవద కార్యక్రమం సైతం ఘనంగా జరిగింది. మండల కేంద్రంలోని రామలీల మైదానంలో రావణ వద కార్యక్రమం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మండలంలోని చెదురు ముదురు సంఘటనలు మినహా మొత్తంగా దసరా పండుగ ప్రశాంతంగా జరిగింది.

**-పాత్రికుయుడిపై దాడి....**

మండల కేంద్రంలోని రావణ వద కార్యక్రమానికి సంబంధించిన వార్తను సేకరిస్తున్న క్రమంలో నర్సంపేట మండల చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన మామిడి అమరేందర్ అలియాస్ విక్కి అనే వ్యక్తి గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుడైన గుమ్మడి వేణుపై దాడి చేయడంతో పాటు ఓ పత్రికకు సంబందించిన పాత్రికేయుడు సట్ల రమేష్‌గౌడ్‌పై దాడి చేయడంతో బాదితులు స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నర్సంపేట గ్రామీణ సిఐ సాయిరమణ, స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు జమ్మిపూజ, గ్రామ దేవతల పూజా, రావణ వధ కార్యక్రమాలకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు



చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తులు ఏర్పాటు చేసి ప్రశాంతంగా దసరా ఉత్సవాలు జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ హాజరై మండల ప్రజలకు దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ సిఐ సాయిరమణ, ఎస్ఐ ప్రశాంత్ బాబు, పేర్కొన్నారు.

# జిల్లాలో ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

## -కన్నులవిందుగా తారాజువ్వలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన దసరా పర్వదిన వేడుకలను శనివారం జనగామ జిల్లాప్రజలు ఉత్సాహ పూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా ప్రీ ఇంటి గుమ్మాలు బంతాపూలు, మామిడాకు తోరణాలు కట్టి అలంకరించగా, ఆలయాలలో వాహనాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వాడ వాడన పెద్దలు పురోహితుల సమక్షంలో జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచకుని అలైబలై తీసుకుంటు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా జనగామ జిల్లా పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగ సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించారు. సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజకు జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి, ఎస్ఐలు రాజేష్‌కుమార్, చెన్నకేశవులు, శ్వేత పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా బతుకమ్మ కుంటలో నిర్వహించిన దసరా పర్వదినం వేడుకలు హుషారుగా సాగాయి.ఈ సందర్భంగా రావణసుర దహనం కార్యక్రమంలో తారాజువ్వల వెలుతురులో మైదానాలన్నీ మిరుమిట్లు గొలిపాయి. లక్షలమది ప్రజలు పాల్గొని వేడుకలు తిలకించారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి పాల్గొని రావణవధను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



# అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*నర్సంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త*

అక్టోబర్ 20న నర్సంపేటలో జరిగే అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్మాన సంఘ అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ పిలుపునిచ్చారు. కళ కళ కోసం కాదని అది ముమ్మాటికి ప్రజల హక్కుల కోసం గొంతెత్తి ప్రజలను చైతన్యవంతం చేసిన పాటది ఆటది అని ప్రజాకళలు ప్రజా సంస్కృతి నశించిపోతుందని వీటి స్థానంలో పెట్టుబడుదారులు సామ్రాజ్యవాదులు ప్రేరేపిస్తున్నటువంటి సామ్రాజ్యవాద విష సంస్కృతి ప్రజల యెదలలో నాట్యం చేస్తుందని ఆహ్వాన సంఘ అధ్యక్షులు తెలంగాణ విద్యావంతుల వేధిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.జగదీశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డు సర్కిల్లో యుద్ద వీరుడు సర్వాయి పాపన్న విగ్రహం ముందు అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ఆహ్వాన సంఘ అధ్యక్షుడు డా.జగదీశ్వర్ మాట్లాడుతూ పాలకులు ప్రజల సంస్కృతిని ప్రజా సాహిత్యాన్ని అభివృద్ధి చేయకుండా సామ్రాజ్యవాద సంస్కృతిని సాహిత్యాన్ని దేశంలో ఉన్న యువతి యువకుల యెదలపై బలవంతంగా రుద్దుతున్నారని అనేక మంది విద్యార్థులు యువకులు ఈ విష సంస్కృతి లోనై అనేక మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నటువంటి చరిత్ర నేడు ఉననదని పాలకులకు కావాల్సింది కూడా అదే అని వారు చేస్తున్న దోపిడి విధానాలను ప్రశ్నించకుండా ఉండడం కోసం వారు దేనికైనా సిద్దపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సాంబరాతి మల్లేశం, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు సోల్తి సారయ్య, తెలంగాణ జనసమితి నాయకులు సాయికుమార్, సిపిఎం న్యూడెమాక్రసీ డివిజన్ కార్యదర్శి రాజేందర్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కన్వీనర్ ఇట్టబోయిన రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భోగి సారంగపాణి, పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కారనయదర్శి పూలక్క, సాంబన్న, ఆకుతోట రాజు, రవి, రమేష్, పాల్గొన్నారు.

## దుబ్బరాజన్న సన్నిధి దుర్గాదేవి శోభాయాత్ర తెపోత్సవం

సారంగాపూర్,ప్రభాతవార్త :



మండలంలోని పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో విజయదశమి,దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా శోభా యాత్ర, కోనేరు నందు తెప్పోత్స వం అత్యంత వైభవంగా నిర్వహించారు. సాయంత్రం శమిపూజ నిర్వహించారు. పెంబట్ల కోనాపూర్, పోచం పేట గ్రామాలలో స్వామివారి శోభా యాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణా ధికారి కె.కాంతారెడ్డి, వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు గురునాథం మల్లారెడ్డి,మాజీ ఎంపిపి కొల జమునశ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి రాజన్న,వాసం శ్రీనివాస్,పంగ కిష్టయ్య,చిందం శ్రీనివాస్, అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్లు లక్ష్మీరాజం, రజనీకాంత్,సిబ్బంది పుర ప్రముఖులు మహిళ భక్తులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్న ఆలయంలో మరోచోరి...???

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో అంతర్గతంగా దొంగతనం జరిగినట్టు ఆలస్యంగా తెలియవచ్చింది. ఆలయానికి చెందిన నిత్య అన్నదాన సత్రంకు సంబంధించిన సరుకులు చోరికి గురైనట్లు ప్రచారం సాగుతోంది. నిత్య అన్నదాన సత్రంకు సంబంధించిన స్టోర్ లో ఉండాల్సిన రకరకాల విలువైన సరుకులు ఈనెల 9న మాయం అయినట్లు భక్తులు కొందరు అధికారుల దృష్టికి తీసుకురాగా, దొంగతనాన్ని తేల్చాలని పట్టుబట్టి అధికారుల దృష్టికి తీసుకురాగా సంబంధిత అధికారులు సిసి కెమెరాల ఫుటేజ్ లను పరిశీలించుతున్నట్లు తెలిసింది. కాగా ఈ వ్యవహారంలో సంబంధిత సెక్షన్ అధికారి సిబ్బంది పై చర్యలు తీసుకునేందుకు ఆలయ అధికారులు సమయత్తమైనట్లు తెలిసింది. కాగా ఈ విషయంపై ఆలయ ఈవో రామకృష్ణ రావు ని సంప్రదించగా అవకతవకలకు పాల్పడితే ఎవరిని వదిలేదని స్పష్టం చేశారు. ఈ విషయమై మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్‌ని ప్రశ్నించగా తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని అన్నారు. కొండగట్టులో ఇంటి దొంగల పని పై అధికారులు పోలీసులు తేల్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని భక్తులు అంటున్నారు.

## ఘనంగా జరిగిన దసరా

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాలలో దసరా పండుగను ఘనంగా జరుపుకున్నారు. దేవీ నవరాత్రులు జరుపుకొని ఆదివారము దుర్గామాత నిమజ్జనం ప్రశాంతంగా జరిపారు. దుర్గామాత విగ్రహాన్ని ట్రాక్టర్ల సహాయంతో ఊరేగింపుగా వెళ్లి ,ఆయా గ్రామాలలో ఉన్న చెరువులు,వాగులు,మానేరులలో నిమజ్జనం జరిపారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



## వేరువేరు రోడ్డు ప్రమాదాలలో వాహనదారులకు గాయాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



గొల్లపల్లి మండలంలో శనివారం రోజున చిల్వాకోడూర్,శ్రీరాములపల్లిలో జరిగిన వేరువేరు ద్విచక్ర వాహన రోడ్డు ప్రమాదాలలో తీవ్రగాయాలవగా 108 అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన బైండ్ల పూజారి లక్ష్మీపురం వెళ్లి పనులు ముగించుకొని జగిత్యాలకు వెళ్తుండగా చిల్వాకోడూర్ బ్రిడ్జ్ వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పడంతో కింద పడి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు 108కి సమాచారం అందించగా అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.బుగ్గారం మండలం శకల్ల గ్రామానికి చెందిన ఠాకూర్ రాము జగిత్యాల నుండి శెకల్ల వెళ్తుండగా శ్రీరాములపల్లి వద్ద గొర్ల మందను తప్పించబోయి బైక్ స్కిడ్ అయి కింద పడడంతో గాయాలు అయ్యాయి.స్థానికులు 108కు సమాచారం అందించగా సిబ్బంది మహేష్,రాజశేఖర్‌లు ఆసుపత్రికి తరలించారు.

## శ్రీదుర్గాదేవి వస్త్రాలు మహా కలశం వేలం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని భీమ్‌రాజ్‌పల్లి గ్రామంలో మొట్టమొదటిసారిగా శ్రీదుర్గా భవాని మాత నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా నవరాత్రులు పూజలు అందుకున్న అమ్మవారి వస్త్రాలు,మహా కలశం భక్తుల ఆసక్తి మేరకు వేలం వేశారు.ఈ సందర్భంగా మహా కలశం వేలంపాటలో చాలా మంది పోటీపడ్డారు.చివరిగా అభయాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ బొమ్మెన కుమార్,మాధవి దంపతులు రూ.26116కు వేలంలో దక్కించుకున్నారు.అలాగే నవరాత్రుల పూజలందుకున్న 8 చీరలు వేలం వేయగా సింగారపు దొంగనా లక్ష్మి దంపతులు 13216,బొమ్మెన కుమార్ మాధవి దంపతులు 10216,బొమ్మెన వెంకటేశం రమ దంపతులు 10216,కల్లెం మల్లారెడ్డి రాజవ్వ 7016,రేవెళ్లి సాగర్ 6116,దూస రవి,అనిత దంపతులు 5016,సామాల జనార్ధన్,రాజేశ్వరి దంపతులు 4016,రేవెళ్లి సత్తయ్య రాజసులోచన దంపతులు 3816 వేలం పాడి దక్కించుకున్నారు.వీరికి శ్రీవేద విద్య సామ్రాట్ జ్యోతిష్య రత్న బిరుదాంకితులు శ్రీతిప్పర్తి సత్యచార్యులు చేతుల మీదుగా అందజేశారు.

## దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో అన్న ప్రసాదం

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి దగ్గర అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.అన్న ప్రసాద కార్యక్రమానికి గ్రామానికి చెందిన ఆడెపు మహేష్ రమ్య,దంపతులు దాతలుగా ముందుకు వచ్చి అన్నప్రసాద కార్యక్రమాన్ని తమ చేతుల మీదుగా ప్రారంభించి అందరికీ అన్నప్రసాదం చేశారు.ఈ కార్యక్రమంలో లాయర్ దుర్గా సేవా సమితి,శ్రీకృష్ణ ఫౌండేషన్ సభ్యులు,ప్రధాన అర్చకులు వొద్దిపర్తి మధుకుమార్,ఆచార్యులు గ్రామ యువకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## చెట్టును ఢీ కొట్టి యువకుడు మృతి

శంకరపట్నం, ప్రభాత వార్త:

శంకరపట్నం మండలంలోని తాడికల్ గ్రామంలోని మూల మలుపు వద్ద శనివారం సాయంత్రం సమయంలో చెట్టును ఢీకొట్టి యువకుడు మృతి చెందాడు. తాడికల్ గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... కరీంనగర్ నుండి హుజురాబాద్ కు బైక్ పై అతివేగంతో అదుపుతప్పి చెట్టును ఢీకొని మృతి చెందాడని, మృతుడు చిగురుమామిడి మండలం లంబాడిపల్లి గ్రామానికి చెందిన బండారుపల్లి వినయ్ తండ్రి రామస్వామి అని తెలిపారు.

## అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వెల్ది గ్రామానికి చెందిన ఇల్లందుల త్రినాథ్(సన్నీ)(19)అనే యువకుడు అనుమానస్పద స్థితిలో వ్యవసాయ బావిలో పడి మృతిచెందినట్లు ఆదివారం తెలిపారు. మానకొండూర్ సీఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం వెల్ది గ్రామానికి చెందిన ఇల్లందుల భాగ్యమ్మనాంపల్లి దంపతులకు ముగ్గురు కూతుర్లు, ఒక్క కుమారుడు ఉన్నారు. వెల్ది గ్రామానికి చెందిన కొమ్ముగల్ల కిరణ్, రుద్రావరం స్వస్తిక్(తిలక్)తో కలిసి మృతుడు త్రినాథ్ ముగ్గురు స్నేహితులు కలిసి తన ఆటోలో పని నిమిత్తం రంగపేటకు వెళ్లి తిరిగి వెల్ది గ్రామానికి వస్తుండగా రంగపేట గ్రామ సరిహద్దులోని ఒవ్యవసాయ బావి వద్ద ముగ్గురం కలిసే ఉన్నామని కుటుంబ సభ్యులకు తెలిపాడు. శనివారం సాయంత్రం వ్యవసాయ బావిలో త్రినాథ్ పడ్డాడని మృతుడి తండ్రికి సమాచారం మేరకు వెంటనే కుటుంబ సభ్యులు బావి వద్దకు వెళ్లారు. గ్రామస్తుల సమాచారం మేరకు స్థానిక పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, 108 వాహన సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని వ్యవసాయ బావిలో వద్ద త్రినాథ్ గురించి అగ్నిమాపక సిబ్బంది రాత్రి వరకు గాలించారు.వ్యవసాయ బావిలో నిండుగా నీళ్లు ఉండడంతో మోటర్లు పెట్టి నీటిని తొలగించారు. ఆదివారం ఉదయం వ్యవసాయ బావిలో మృతదేహం లభించింది. గ్రామస్తులైన ననుమాల సంజీవరావు, సుంక రాజేష్ ఇద్దరి సహకారంతో మృతదేహాన్ని బయటకు తీశారు. తన కుమారుడు మృతిపై గ్రామానికి చెందిన కిరణ్, స్వస్తిక్(తిలక్), రామగిరి సందీప్ అనే ముగ్గురుపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతుడి తండ్రి నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు మానకొండూర్ సీఐ లక్ష్మీనార్యాణ తెలిపారు.

## అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని గ్రామాలలో విజయదశమి ఉత్సవాలను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.అన్ని గ్రామాల్లో దసరా పండుగ సందర్భంగా భక్తితో వాహనాల వద్ద పూజలు,దుకాణాల వద్ద పూజలు,ఆయుధ పూజలు,నిర్వహించి గ్రామాలలో విజయానికి ప్రత్యేకంగా నిలిచే జమ్మిచెట్టు వద్ద గ్రామ పెద్దలు పూజారులతో కలిసి పూజలు నిర్వహించి జంబి రాత రాయించి గ్రామాలు అంత సుభిక్షంగా ఉండాలని మొక్కుతూ ఉత్సవాలను జరిపారు.పోటీపడి యువత,ప్రజలు జమ్మి చెట్టు ఆకులు తెంపుకొని తమ స్నేహితులకు బంధువులకు ఇస్తూ ఆప్యాయతతో అలైబలై చేసుకుంటూ నిజంగా బంగారం ఇచ్చిన విధంగా మురిసిపోతూ ఒకరికి ఒకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందంతో గెంతులేసారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు కులపెద్దలు,మాజీ ప్రజాప్రతినిధులు,యువకులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# కనుల పండువగా విజయదశమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పవిత్ర ఆశ్వయుజ శుద్ధ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో దసరా వేడుకలను శనివారం కనుల పండువగా జరుపుకున్నారు. పట్టణంలోని అతిపురాతన ఆలయమైన శ్రీవేంకటేశ్వరాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో, పట్టణ శివారులోని జంబి గద్ద వద్ద గల జంబిచెట్టు వరకు స్వామివారు అశ్వవాహనంపై చేరుకొని ఆయుధ, శమీపూజలు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు "శమి శమయతే పాపం... శమి శత్రు వినాశనం.... అర్జునస్య ధనుర్ధారీ.... రామస్య ప్రియదర్శినే...." అంటూ జమ్మి ఆకులను ఒకరికొకరు ఇచ్చుకుంటూ ఆలింగనం చేసుకొని విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. భక్తులు నూతన వస్త్రాలను ధరించి, పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బారులు తీరి శ్రీపద్మావతి, గోదాదేవి సమేత శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట సంజయ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. దసరా సందర్భంగా పట్టణంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. అనంతరం కౌరవులపై పాండవుల విజయానికి గుర్తుగా నిలిచిన జమ్మి చెట్టు ఆకులను కోసి ఒకరినొకరు పంచుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా గత 9రోజులుగా జరుగుతున్న దుర్గా నవరాత్రోత్సవాల ముగింపు ఉద్వాసన పూజలతో నవరాత్రులు ముగిసాయి. స్థానిక గడిబురుజు ప్రాంతంలో మహిషి సంహరణ చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుట్ల సీఐ సురేష్‌బాబు, ఎస్సై శ్రీకాంత్‌ల నేతృత్వంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు.

## బహరైన్‌లో బతుకమ్మ, దసరా సంబురాలు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



పద్మశాలీ సమాజ్ బహరైన్ ఆధ్వర్యంలో బతుకమ్మ, దసరా వేడుకలను కన్నడ సంఘ హాల్ మనామలో ఘనంగా నిర్వహించారు. బహరైన్‌లో నివసిస్తున్న పద్మశాలీయులు వారి మిత్రులంతా కుటుంబ సమేతంగా హాజరై దుర్గామాత, బతుకమ్మ, దాండియా ఆటలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్య క్రమంలో పద్మశాలీ సమాజ్ బహరైన్ గౌరవాధ్యక్షుడు అల్లె గంగాధర్, అధ్యక్షులు వేముల కృష్ణ, ఉపాధ్యక్షులు గంగుల సుదర్శన్, కార్యదర్శి యుముల సుధాకర్, కోశాధికారి మెరుగు శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి బాలె శ్రీధర్, ఈవెంట్ కమిటీ హెడ్ దొంతుల శంకర్, సభ్యత్వ కార్యదర్శి దీకొండ శ్యామ్‌ప్రసాద్, సలహా కమిటీ సభ్యులు కృష్ణహరి, మధుకర్, సత్యనారాయణ, జక్కుల కిరణ్, వంశీ, పరమేశ్వర్, నరేష్, కార్తీక్, నాగరాజు, రాజేందర్, భూమేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉపాధ్యాయునికి ఘన సన్మానం

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని రామాజీపేట్ గ్రామానికి చెందిన వడకాపురం సత్యవంశీ ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో అసిస్టెంట్ ఇంగ్లీష్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొలువు సాధించాడు. గ్రామానికి చెందిన రెడ్డి సంఘం సభ్యులు ప్రభుత్వ కొలువు పొందిన సత్యవంశీని ఘనంగా సన్మానించారు. పట్టుదలతో చదువులు రాణించి గ్రామం నుండి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం సాధించడం పట్ల ఆయనను సంఘ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు అయిండ్ల్లని రాజరెడ్డి, గుజ్జుల కిరణ్‌రెడ్డి, అంబల్ల భూమారెడ్డి, కృష్ణారెడ్డి, మల్లారెడ్డి, వినోద్, సనోద్, రాజు, భరత్, మహిపాల్‌రెడ్డి, శశి, సాయికుమార్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



నవరాత్రి ఉత్సవాలు భాగంగా మండలంలో ఏర్పాటు చేసిన దుర్గామాత తొమ్మిది రోజులు భక్తుల పూజలు అందుకొని ఆదివారం నిర్వాహకులు నిమజ్జనం చేశారు. ప్రజలచే పూజలు అందుకున్న దుర్గమ్మ తాను కోరిన కోరికలు తీర్చే దేవతను ఊరేగింపుగా డప్పు చప్పులతో తీసుకువెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు,బూర్ల సత్యం,భవాని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో అశోక విజయదశమి వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

కళింగ యుద్ధం అనంతరం చక్రవర్తి అశోకునిలో మార్పు వచ్చి యుద్ధం ద్వారా ఎన్నో అనర్థాలు జరుగుతాయో పరివర్తన చెంది దమ్మ అశోకునిగా మారినా రోజు అశ్వయుజ దశమిని శనివారం ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద బౌద్ధ ఉపాసకులు కేహల్ బహుజన్ ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవాన్ని దమ్మచక్ర ప్రవర్తన దినంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందూ మతంలో అణగారిన వర్గాలను కులం పేరుతో అంటరాని వారిగా ముద్ర వేసి ఊరికి ఉంచి విద్యకు దూరం చేసి ఎన్నో అవమానాలు పరిచిన హిందూ మతంపై విసుకు చెంది 1956 అక్టోబర్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆరు లక్షల మంది తన అనుచరులతో బౌద్ధ మతం స్వీకరించిన రోజును దమ్మ చక్ర పరివర్తన రోజుగా జరుపుకుంటారని అన్నారు. ప్రపంచంలో శాంతికి కరుణకు అశ్వయుజ దశమి చిహ్నంగా నిలుస్తుంది అన్నారు. కేవల్ బహుజన్ డాక్టర్ న్యాతరి శంకర్‌బాబు,కంపెల్లి సృజన్ కుమార్,కంపెల్లి దేవయ్య,కలువల విజయ్,చందర్‌లతో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

రాయికల్, ప్రభాతవార్త



గ్రామంలో ప్రజలపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు రాయికల్ - జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. మండలంలోని రామాజీపేట్ గ్రామంలో గత కొన్ని రోజులుగా ఏ పండగ జరిగిన ఒక కులానికి చెందిన యువకులు గ్రామస్తులపై దాడులకు పాల్పడుతూ భయాందోళనకు గురి చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. వారిని ప్రశ్నించిన వారిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. పోలీసులు దాడులకు పాల్పడుతున్న వారిపై కేసునమోదు చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కష్టపడి చదివితేనే ఉన్నత స్థితికి చేరుకుంటారు

### - మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు

ఎలిగేడు,ప్రభాతవార్త :

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత స్థానాల్లో ఉంటారని ఎలిగేడు మాజీ ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు,మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 2000- 2021 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు మంచి మార్గంలో నడవాలంటే తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయులదే కీలకపాత్ర అన్నారు. మాకు విద్యాబుద్ధులు చెప్పి ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన ఉపాధ్యాయుల రుణం ఎంత చేసినా తీర్చుకోలేనిది అన్నారు. సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రాజును పూర్వ విద్యార్థులు శాలువా మెమెంటోతో ఘనంగా సన్మానించారు. 23 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై కలిసి కుటుంబాల మంచి చెడులను తెలుసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కీర్తి సంతోష్,ఆకినపెల్లి సంతోష్,కంది సంతోష్,కిరణ్,విజయ్,రాచర్ల హరిబాబు, విజయలక్ష్మీ, అంజలి,జమునతో పాటు పూర్వ విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని ఆదర్శ విద్యాలయంలో 2001-02లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. పూర్వ విద్యార్థులంతా ఒక చోట చేరి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవేంకటేశ్వరస్వామి జాతర

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని కట్లకుంట గ్రామంలో శ్రీవేంకటేశ్వరస్వామి జాతర ఘనంగా నిర్వహించారు. దసరా మరుపటి రోజు ఆనవాయితీగా వస్తున్న వెంకటేశ్వరస్వామి జాతరను గ్రామంలోని అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో దసరా ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసుకొని షమీపూజ, వెంకటేశ్వరస్వామి కార్యక్రమాలను వైభవంగా చేపట్టారు. అనంతరం జాతరకు హాజరైన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజెన్స్ దసరా సమ్మేళనం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం,ఆలయ్,బలయ్ నిర్వహించారు. శనివారం దసరా అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో బతుకమ్మ పోటీల్లో విజేతలకు,దసరా క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.జమ్మి ఆకులు పంచుకొంటూ అలయ్ బలయ్‌తో దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.దసరా ప్రత్యేక సీనియర్ సిటిజెన్స్ పిలుపు పత్రికలను సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో మన మంతా ఒకటే అనే సందేశం సీనియర్ సిటిజెన్స్ తరపున ఇవ్వడానికి అలయ్ బలయ్ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యాక్షులు బొల్లం విజయ్,పిసి హన్మంత్‌రెడ్డి,ఎండి యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్‌రావు, శ్యాంసన్,దిండిగాల విఠల్,పబ్బా శివానందం, రాజ్‌మోహన్,కండ్లే గంగాధర్,కాలగిరి గంగారెడ్డి, రాజేశ్వర్,ఉప్పుగళ్ల మురళీధర్,దేవేంధర్‌రావు, నారాయణ, సత్యనారాయణ,పుప్పాల నర్సింగారావు,క్యాదాసు నాగయ్య,కరుణ, వి.జయలక్ష్మి, జిల్లా,డివిజన్,మండలాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైభవంగా విజయదశమి వేడుకలు

-క్షేత్రంలో భక్తుల సందడి

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో విజయదశమి వేడుకల్ని శనివారం వైభవంగా నిర్వహించారు.ఉదయం వేళలో స్థానిక శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయంలోని అన్ని ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళలో శ్రీయోగా,ఉగ్ర లక్ష్మి నరసింహస్వామి వార్ల ఉత్సవ మూర్తులతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిపై ఆసీనులను చేసి పూలమాలతో అలంకరించారు.అర్చకులు,వేద పండితులు స్వామి వార్లకు పూజలు నిర్వహించిన అనంతరం మంగళవాయిద్యాలతో దేవస్థానం నుండి క్షేత్ర శివారులో గల జమ్మిగద్దె వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు.శమీ వృక్షం కింద వేదికపై స్వామివార్ల ఉత్సవమూర్తులను ఆసీనులను చేశారు.మరోసారి అర్చకులు వేద పండితులు శమీ పూజ నిర్వహించగా,ఆయుధ పూజలో భాగంగా పోలీసులు తుపాకులతో గాలిలోకి కాల్పులు జరిపారు.పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వార్లు తిరిగి ఆలయానికి రాగా,వేలాది మంది భక్తులు స్వామివారి ఊరేగింపు సేవలో పాల్గొని దేవాలయానికి చేరుకున్నారు.దారి మధ్యలో మహిళలు మంగళహారతులతో స్వామివార్లకు స్వాగతం పలికారు.ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులను ఆసీనులను చేశారు.భక్తులు అధిక సంఖ్యలో శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంతో పాటు అనుబంధ ఆలయాలను దర్శించుకున్నారు.అలాగే శమీ ఆకును ఇచ్చుకుంటూ పరస్పరం దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.మంచిపై చెడు గెలిచినట్టు భావించి జరుపుకునే పండుగ సందర్భంగా స్థానిక ఆర్టీసి బస్ స్టేషన్ సమీపాన గడ్డితో ఏర్పాటు చేసిన రావణాసురుడుడుని దహనం చేశారు.ఉదయం నుండి రాత్రి వరకు పండుగ సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ,జగిత్యాల డిఎస్పీ రఘుచందర్,స్థానిక సిఐ రాం నరసింహారెడ్డి,దేవస్థానం ఈవో శ్రీనివాస్,డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,వివిధ మండలాల ఎస్సైలు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి పుణ్య తిథి వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలో సాయి పుణ్యతిథి వేడుకలు సాయి భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబాకు పాలాభిషేకం చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.జిల్లా అంతట కూడా సాయిబాబా పుణ్య తిథి వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు.జగిత్యాల పట్టణంలోని బైపాస్‌రోడ్డు లోని శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో బాబా 106వ పుణ్యతిథి (మహా సమాధి) సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి,వార్డు కౌన్సిలర్లు కొలగాని ప్రేమలత,మేక పద్మావతి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎండపల్లి మండలంలో ఘనంగా విజయదశమి వేడుకలు

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని అన్ని గ్రామాల్లో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా పలు గ్రామాల్లో శమీ వృక్షానికి ప్రత్యేక పూజలలో పాల్గొని ఈ సంవత్సరం అందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో చేపట్టిన పనులలో విజయవంతంగా జీవించాలని కోరుకొని జమ్మి పంచుకోవడం జరిగింది.రాజారాంపల్లి గ్రామంలో వైశ్య సంఘం సోదరులు షమీ వృక్షానికి సూత్రం పఠించి జమ్మి పంచుకోవడం జరిగింది.కొత్తపేటలో రామాలయం ఆవరణలో కుల మత బేధం లేకుండా రామాలయ చైర్మన్ ఆధ్వర్యంలో శమీ వృక్షానికి సూత్రం పఠించి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి అనంతరం జమ్మి ఆకు అందరు పంచుకోవడం జరిగింది.ఎండపల్లి గ్రామంలో విజయదశమి సందర్భంగా వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజున విజయదశమి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యూత్ సభ్యులు సమీవృక్షానికి సూత్రం పాటించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం జమ్మి అందరూ పంచుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## ఘనంగా బాబా 106వ పుణ్యథితి వేడుకలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కేంద్రంలోని గుట్ట రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద గల శ్రీషిరిడి సాయిబాబా మందిరంలో బాబా 106వ పుణ్యథితి వేడుకలు ఘనంగా జరిగాయి.భక్తుల స్వహస్తాల మీదుగా బాబా విగ్రహానికి పాలాభిషేకం గావించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో బల్దియా మాజీ చైర్‌పర్సన్ టి.విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి,ఆలయ పూజారీ గుంటి జగదీశ్వర్,కళాశ్రీ గుండేటి రాజు,నరేందుల అమర్,వూటూరి భాస్కర్,కొత్తపెల్లి శ్రీనివాస్, విఎల్ఎన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

న-ఘనంగా దసరా ఉత్సవాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



9 రోజుల పాటు భక్తులు భక్తి శ్రద్దలతో నిర్వహించగా పూజలందుకున్న దుర్గామాత నిమజ్జన శోభాయాత్రను నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. విజయదశమి సంద ర్భంగా పలు గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో పలు గ్రామాల్లో దసరా ఉత్సవాల సందర్భంగా జమ్మిచెట్టు వద్ద పూజలు నిర్వహించిన అనంతరం గొర్రె పిల్లలను బలి ఇచ్చారు.ప్రజలు జమ్మి ఆకు ఇచ్చి ఒకరినొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.నవరాత్రి ఉత్సవాల్లో పూజలు అందుకున్న అమ్మవారు విజయదశమి రోజున నిర్వాహకులు నిమజ్జన ఊరేగింపు నిర్వహించారు.రాఘవపట్నంలో అమ్మవారి శోభాయాత్రలో అమ్మవారి 9 అవతారాలు,తాటకి వేషధారణలు పలువురిని ఆకర్షించాయి.ఈ సందర్భంగా మహిళలు డిజె పాటలతో యువతి,యువకులు మహిళలు,డాన్సులు చేస్తూ అమ్మవారిని ఊరేగించారు.గ్రామ కూడలిలో మహిషాసుర వధ నిర్వహించారు.అమ్మ దయ ఉంటే అన్నిఉన్నట్లే అంటూ భక్తులు నినాదించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులతో పాటు పలు గ్రామాల్లోని ఆలయ కమిటీల సభ్యులు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు కుల సంఘాల బాద్యులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు స్వాగత తోరణా ప్రారంభం

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో ఘాట్‌రోడ్ వద్ద ఎంట్రన్స్‌లో మున్నూరుకాపు పేరుతో ఏర్పాటు చేసిన స్వాగత తోరణాన్ని ఆదివారం మండలంలోని మున్నూరుకాపులు అంతా కలిసి ప్రారంభించారు.ఉమ్మడి మండలం నుండి విడిపోయి బీర్‌పూర్ మండలం సొంత మండలంగా ఏర్పడినప్పటి నుండి మండలానికి ప్రత్యేకంగా గుర్తించడానికి గుట్ట నుండి కిందికి వచ్చే మార్గంలో బీర్‌పూర్ మండల ప్రారంభంలో స్వాగత తోరణం ఏర్పాటు చేయడం ద్వారా మండలానికి ఒక గుర్తింపు తీసుకొచ్చిన విధంగా ఉంటుందని మున్నూరుకాపులు అంతా కలిసి ఐక్యంగా బీర్‌పూర్ మండల స్వాగత తోరణాన్ని ఏర్పాటు చేసి అతి తక్కువ సమయంలోనే తొందరగా నిర్మాణం పూర్తి చేశారు.ఈ సందర్భంగా మున్నూరుకాపు యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి కోసమే తాము స్వాగత తోరణాన్ని ఏర్పాటు చేశామని మండలంలో అన్నివర్గాలకు కలుపుకుంటూ ముఖ్యంగా వ్యవసాయేతర రైతులకు మేలు జరిగేలా కృషి చేస్తామని సామాజిక సేవలో మున్నూరుకాపు యువత ముందు ఉండేలా ప్రోత్సహిస్తామని తమకు సాధ్యమైనంత సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు యువజన సంఘం మండల అధ్యక్షుడు మ్యాడ శ్రీనివాస్‌పటేల్,ప్రధాన కార్యదర్శి మసర్తి శేఖర్‌పటేల్,ఉపాధ్యాక్షులు గురునాథం,నరేష్‌పటేల్,చీర్నేని సందీప్‌పటేల్,కార్యదర్శి తాటి నాగరాజుపటేల్,కోశాధికారి చీర్నేని మహేష్‌పటేల్,సోషల్ మీడియా కన్వీనర్ సైండ్ల మనోజ్‌పటేల్, సలహాదారుడు మెండు హరీష్‌పటేల్,వివిధ గ్రామాల మున్నూరుకాపు కుల సంఘాల అధ్యక్షులు ఉపాధ్యాక్షులు మండలంలోని మున్నూరుకాపు ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## నవయన్ బుద్దిస్ట్ సోసైటీ ఆధ్వర్యంలో సామ్రాట్ అశోక చక్రవర్తి విజయదశమి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



శనివార రోజున నవయాన్ బుద్దిస్ట్ సోసైటీ ఆధ్వర్యంలో సామ్రాట్ అశోక చక్రవర్తి కళింగ యుద్ధం తర్వాత హింసను వీడి అహింస మార్గాన్ని ఎన్నుకొని బుద్దుడు బోధించిన మార్గమైనటువంటి శాంతి కరుణలతో కూడిన బౌద్దాన్ని స్వీకరించడం జరిగింది. దానిని పురస్కరించుకొని అప్పటి నుండి అశోక విజయదశమిగా నిర్వహించడం జరుగుతుంది. అశోకుని దతనంతరం కొందరు కుట్రపూరితంగా బౌద్దాన్ని భారతదేశం నుండి బయటకు తరిమేసి బౌద్దాన్ని లేకుండా చేయడం జరిగింది. తర్వాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు 1956 అక్టోబర్ 14న 6లక్షల మందితో బైద్దాన్ని స్వీకరించి ఈ దేశంలో మళ్ళీ పునురుద్దరించడం జరిగింది. అందుకే డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌గా వ్యవహరించడం జరుగుతుంది. ముందు ముందు ఇంకా గొప్పగా పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించి కార్యక్రమాలు నిర్వహించడం జరుతుంది. దీని కొనసాగింపుగా మేము ఈ రోజు బైక్ ర్యాలీ నిర్వహించి చావిడి వద్ద పంచశీల జెండా ఆవిష్కరించడం జరిగింది. అలాగే సాయంత్రం ఆలైబాలై కార్యక్రమం నిర్వహించి వచ్చే ప్రజలకు ఉచితంగా ఐస్ క్రీమ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దయ్య రాజారాం, నీరటి నరేందర్, పాలెపు గంగ నర్సయ్య, దయ్య రఘువీదర్, నల్ల పురుషోత్తం, దిబ్బ అంజయ్య, సోమిడి మహేందర్, గోరుమంతుల సురేందర్, గోరుమంతుల మురళీ, మద్దెల లక్పతి, నీరటి రాజేందర్, అంబటి రాజేందర, బత్తుల ప్రమోద్, ఆసతి శివ, సోమిడి శ్యాం ప్రసాద్, సాతల నర్సయ్య, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు ఆశయాలను కొనసాగిస్తాం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శమూర్తి, నేటి సమకాలిన రాజకీయలకు దార్శానీయకుడు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ కొమిరెడ్డి రాములు స్మారకార్థం శనివారం విజయదశమి రోజున ఆయన పేరు మీద పట్టణంలోని ఎస్సారెస్పీకి వెళ్ళే దారిని కొమిరెడ్డి రాములు మార్గంగా నామకరంన చేయడంతో పాటు వెంకట్రావుపేటలోని కాలనీలో కొమిరెడ్డి రాములు కాలనీగా నామకరణం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తనయుడు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్‌త పాటు ప్రముఖ పట్టణ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, పట్టణ సీనియర్ నాయకులు ఎర్రోళ్ళ హన్మాండ్లు యాదవ్, పట్టణ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య, ఎండి షాకీర్, సీనియర్ న్యాయవాది నాయకులు అబ్దుల్ హఫీజ్, డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, ఎండి రైసోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్సిపల్ కార్యాలయంలో వాహన పూజ

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



ముస్సిపల్ కార్యాలయంలో ముస్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రాణవేని సుజాత సత్యనారాయణ ముస్సిపల్ వాహనాలకు పండితుల ద్వారా వాహన పూజలు నిర్వహించడం జరిగింది. చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ ముస్సిపల్ అన్ని వాహనాలకు వాహన పూజ నిర్వహించామని తెలిపారు. విజయదశమయి సందర్భముగా మెట్‌పల్లి ప్రజలకు ఆ దుర్గాదేవి ఆశీస్సులతో అందరూ తమ తమ వృత్తులతో విజయం పొందాలని అష్టఐశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాతో సిరిసంపదలతో ఉండేలా దీవించాలని మనస్పూర్తిగా కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు విజయదశమి శుభకాంక్షాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ చంద్రశేఖర్ రావు, వొజ్జల బుచ్చిరెడ్డి, అంగడి పురుషోత్తం ఇంఛార్జ్ సానిటారి ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్, ముజీబ్, నిజాం, నరేష్, నర్సయ్య, డ్రైవర్‌లు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం

చిన్నగూడూరు, అక్టోబర్13, ప్రభాతవార్త



మండలకేంద్రలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గత తొమ్మిది రోజులుగా పూజలందుకున్న దుర్గామాత నిమజ్జన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు కోలాటాలతో సందడి చేశారు. దుర్గామాత ప్రతిమను డప్పుచప్పుళ్లు, కోలాటాలు, నృతాల్య మద్య ఊరేగించి నిమజ్జనానికి తరలించారు. ఈ వేడుకల్లో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామప్రజలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిన్నగూడూరు, ఆక్టోబర్ 13, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ హైస్కూల్లో 2008-2009 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. కుటుంబ బాధ్యతలను మోస్తూ ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకచోటుకు చేరుకొని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ సందర్భంగా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. తమ తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగితెలారు. ముందుగా తమ బ్యాచ్‌లో మరణించిన మిత్రులు చిరంజీవి, యాకన్న, ఉపేంద్ర, మహేశ్వరిలకు నివాళులు అర్పించారు. అనంతరం ఆనాడు తమకు పాఠాలు బోధించిన 13మంది గురువులను ఘనంగా సత్కరించారు. 15ఏళ్ల నాటి విద్యార్థులను చూసిన గురువులు తన్మయత్వంతో పొంగిపోయారు.

## మాజీ వాలిబాల్ కోచ్‌కు ఆర్థిక సహాయం

ఇనుగుర్తి, ఆక్టోబర్ 13, ప్రభాతవార్త

ఎంతోమంది వాలిబాల్ క్రీడాకారులను అంతర్జాతీయ పోటీలల్లో విజేతలుగా నిలచేటట్లు కోచింగ్‌తో నైపుణ్యాలను నేర్పిన నాటి మాజీ వాలిబాల్ కోచ్ సట్ట బిక్షపతి ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బందులు పడ్తున్న క్రమంలో మండలంలో అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన లయన్సుక్లబ్ కేసముద్రం మండల అద్యక్షులు మామిడి శోభన్ స్వతహాగా రూ.5వేలు ఆర్ధిక సహాయం అందచేశారు. ఈ కార్యక్రమంలో లయన్సుక్లబ్ కోశాధికారి లక్కాకుల సత్యనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి, మాలోతు మంగ్యానాయక్, నవనందుల శ్రీనివాస్, వేములు శ్రీనివాస్, పూజారి వెంకటేశ్వర్లు, బొర్ర శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

## జనసముద్రంలా దుర్గమ్మ ఊరేగింపు

ఇనుగుర్తి, ఆక్టోబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని నరసింహాస్వామి కళ్యాణ మండపంలో ఏర్పాటే చేసిన దుర్గామాత ఉత్సవాలు వైభోవంగా నిర్వహించారు. దుర్గామత నిమజ్జనానికి తరలింపు కార్యక్రమంలో పురవీదుల నిండా భక్తులు అధికసంఖ్యలో భజనలు, సంకీర్తనలు, కోలాటాలతో పాల్గొనడంతో మండల కేంద్రం జనసముద్రంలా మారింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త ఉత్సవకమిటీ నిర్వాహాకులు ఎస్‌కె హుస్సెన్, ఆలయ ఆర్చకులు తిరునగిరి కృష్ణమాచార్యులు, వద్దిరాజు పెద్ద వెంకన్న, పరుపాటి రాజేందర్‌రెడ్డి, గడ్డం శ్రీకాంత్, బుర్ర సుధాకర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## జిల్లా స్థాయి ర్యాంకర్‌లను సన్మానించిన జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్, ప్రభాతవార్త :



జిల్లా స్థాయి ర్యాంకర్‌లను జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు. ఇటీవలే ప్రభుత్వం నిర్వహించిన డిఎస్సీలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమించబడ్డ చిట్టాపూర్ గ్రామానికి చ ఎందిన నరేందర్, రాజు, నాగరాజు నూతన ఉపాధ్యాయులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో మెట్‌పల్లి పట్టణంలో ఘనంగ సన్మానం చేశారు. అనంతరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలకు ప్రభుత్వం అందించబోయే సంక్షేమాన్ని గడపగడపకు తీసుకువెళ్ళవలిసన బాధ్యత ఉపాధ్యాయులపైన ఉంటుందని వారు బాధ్యతగా స్వీకరించి ముందుకు వెళ్ళాలని తెలంగాణ భవిష్యత్తు నిర్మాణానికి మీరే బాధ్యులు భావి తరాలను నిర్మించే బాధ్యత మీదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతో పాటుగా కొమిరెడ్డి కరం పాల్గొన్నారు.

## సాయి విగ్రహానికి విరాళంగా వెండి కిరీటం

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ ఓం శ్రీ సాయి దివ్య మందిరంలో సాయి విగ్రహానికి వెండి కిరీటాన్ని కాంగ్రెస్ నాయకులు కూన గోవర్ధన్ దంపతులు ఆదివారం విరాళంగా అందజేశారు. సాయి 106 పూజలు నిర్వహించి వెండి కిరిటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ దంపుతులను గ్రామస్థులు ఘనంగా సన్మానంచారు. ఈ కార్యక్రమంలో పురోహితులు మునుగటి రవిశర్మ, నాయకులు పాలెపు రాజన్న, గంగుల బలరాం, నేరేళ్ళ శ్రీధర్, చౌటపల్లి అంజయ్య, నేరేళ్ళ లక్ష్మణ్, పుర్రె నరేష్, గంగాధర్, రాజం, కౌలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా దసరా వేడుకలు

ఎలిగేడు, ప్రభాతవార్త :

ఎలిగేడు మండలంలో శనివారం దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లో ఉదయమే జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి ఒకరికొకరు ప్రేమానురాగాలతో జమ్మి ఆకును పెట్టుకుంటూ ఆనంతంగా దసరా వేడుకల్ని జరుపుకున్నారు. శివపల్లె గ్రామంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సేమీ పూజ నిర్వహించి గ్రామస్థులతో సంతోషంగా దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

గోవిందరావుపేట, ప్రభాతవార్త :





దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పసర రామాలయ కమిటీ ఆధ్వర్యంలో దుర్గాదేవి భక్తులు నిమజ్జనానికి తరలించారు. ఈ నెల మూడవ తేది నుంచి ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు విజయదశమితో ముగిశాయి. గత 11 రోజుల పాడు అంగరంగ వైభవంగా పూజలందుకున్న దేవీ మాత ఆదివారం నిమజ్జనానికి తరలివెళ్లింది. అమ్మవారిని తరలించడానికి ముందు వివిధ రూపాల్లో అమ్మవారికి కట్టిన చీరలను దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా నవరాత్రులలో అమ్మవారి సన్నిధిలో, మొదలుకొని ఒకటవ నవరాత్రి నుంచి తొమ్మిదవ నవరాత్రి వరకు అమ్మవారి సన్నిధిలో ఏ రోజుకు ఆ రోజు నాడే రామాలయ కమిటీ సమక్షంలో, భక్తుల సమక్షంలో డ్రా తీసి అమ్మవారి చీరలను (దాత) జయ హాస్పిటల్ డాక్టరన కుమార్ – మంజుల దంపతులు డ్రాలో వెళ్లిన వారికి భక్తులకు అందజేశారు. రామాలయ కమిటీ, దసరా ఉత్సవ కమిటీ వారు డాక్టరన జయ హాస్పిటల్ దంపతులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. నవరాత్రి చీరలను వేలం వెయ్యడం జరిగింది. అమ్మవారు రోజుకొక రూపంలో భక్తుల పూజలు అందుకుంది. భక్తులు కుంకుమ పూజలు, అర్చనలు, నవగ్రహ పూజ, గణపతి పూజ, అక్షరాభ్యాసాలు, నిత్య హోమాలు నిర్వహించి రకరకాల ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించుకున్నారు. దేవీ మాత శోభాయాత్ర జరిగిన దారి పొడవున భక్తులు మంగళహారతులను, కొబ్బరి కాయలను నైవేద్యాలను సమర్పించుకున్నారు. అమ్మవారి ముందు డిజె చప్పుళ్లతో, కోలాటాలతో భవాని భక్తులు, సాధారణ భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వం చెందారు. బాణా సంచాలను కాల్చుతూ కాషాయ జెండాలను పట్టుకొని ర్యాలీగా అమ్మవారికి స్వాగతం పలికారు. పలు దేవీ మాత రామాలయ కమిటీ నిర్వాహకులు అమ్మవారి ప్రసాదం దారి పొడవున భక్తులకు పంపిణీ చేశారు. జై బోలో జగదంబే, దేవీమాతకు జై... జైజై మాత అని నినదిస్తూ భక్తులు అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు. అర్ధరాత్రి వరకు సాగిన ఊరేగింపు ఆ తర్వాత విగ్రహాన్ని గోదావరికి తరలించారు.

### దుర్గామాత శోభాయాత్ర

రాంపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శోభాయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 11వ రోజైన ఆదివారం దుర్గామాతను ప్రత్యేక రథంలో ఉంచి శోభాయాత్రను నిర్వహించారు. అమ్మవారు ప్రతిరోజు రోజుకు ఒక రూపంలో భక్తుల పూజలు అందుకుంది. భక్తులు కుంకుమ పూజలు, అర్చనలు, నిత్య అన్నదానములు నిర్వహిచారు. కొలువైన దుర్గామాతకు ప్రత్యేక రథంలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. కొలువైన దుర్గామాతకు ప్రత్యేక రథంలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. అమ్మవారి ముందు భవాని భక్తులు సాధారణ భక్తులు నృత్యాలు చేస్తూ తన్మయత్వం చెందారు. లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ నిర్వాహకులు అమ్మవారికి ప్రసాదం దారి పొడవున భక్తులకు పంపిణీ చేశారు. జై బోలో జగదాంబే, దేవి మాతకు జైజై మాత అని నినదిస్తూ భక్తులు అమ్మవారిని నిమజ్జనానికి తరలించారు. శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది.

### దుర్గాదేవి సన్నిధిలో మల్లు నందిని ప్రత్యేక పూజలు

బోనకల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త

బోనకల్‌లో దేవీ శరన్నరవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి పూజా కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా దసరా వేడుకలు

### -శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు

### - పసర రావణాసుర వధకు భారీగా తరలివచ్చిన ప్రజలు

గోవిందరావుపేట, ప్రభాతవార్త :



విజయదశమి సందర్భంగా పసర 163వ జాతీయ రహదారి గుండ్ల వాగు సమీపంలో, గోవిందరావుపేట దయ్యాలవాగు బ్రిడ్జి వద్ద రావణాసురుడి దహన కార్యక్రమం అంబరాన్ని అంటింది. మండల వ్యాప్తంగా శనివారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని ఆయా గ్రామాలలోని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసర రామాలయ ప్రధాన అర్చకులు డింగిరి రంగాచార్యులు రామాలయం గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి పసర, నాగారం బొడ్రాయి దగ్గరకు వెళ్లి సాంప్రదాయ పూజలు నిర్వహించి యువకులు, యువతీలు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా బయలుదేరారు. పసర చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి భారీగా ప్రజలు తరలిరావడంతో ఊరేగింపుతో పసర చౌరస్తా సందడిగా నెలకొంది. ఏడు గంటలకు పసర రావణాసుర వధకు చేరుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన రావణాసురుడి చిత్రపటానికి ముఖ్య అతిథులుగా పసర సిఐ రవీందర్, ఎస్ఐ అచ్చు కమలాకర్‌లు దహనం చేసి ఒకరినొకరు శమీ పత్రాన్ని ఇచ్చి పుచ్చుకొని విజయదశమి వేడుకలను ఘనంగా శమీ వృక్షానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పసర సిఐ రవీందర్ మాట్లాడుతూ మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. దసరా వేడుకలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పసర రామాలయ ఉత్సవ హడాక్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము, దసరా ఉత్సవ కమిటీ కన్వీనర్ బుర్ర సురేందర్ గౌడ్, కో కన్వీనర్ పులిగుజ్జు వెంకన్న, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు దిడ్డి మోహన్‌రావు, సంసుత్ రాజన్న నాయక్, ఏకుల ధనంజయ, దీపాక కృష్ణ, మన మద్దినేని శ్రీనివాస్, జాడి వెంకట్, బుర్ర వేణుగౌడ్, గండు రాంబాబు, భక్తులు పాల్గొన్నారు.

## జగమేలు తల్లికి భక్త కోటి నీరాజనం

### న-శోభాయమానంగా దుర్గాదేవి శోభాయాత్ర

ప్రభాతవార్త, ఏటూర్‌నాగారం :

మండల కేంద్రంలో శోభాయమానంగా దుర్గాదేవి శోభాయాత్ర ఆదివారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఈసందర్భంగా జగమేలు తల్లికి భక్తకోటి నీరాజనం పడుతూ మహిళలు చిన్నారులు కోలాటాలునృత్యాలు మంగళవాయిద్యాలతో అద్యాంతం భక్తజన సమూహం నడుమపండుగ వాతావరణంలో అమ్మవారి శోభాయాత్ర పురవీధుల గుండా కొనసాగింది. స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ నిర్మాణ ప్రాంగణ స్థలం మరియు శివాలయం రామాలయం సాయిబాబా ఆలయం క్రాస్ రోడ్ నందుగల దుర్గాదేవి మండపాలలో తొమ్మిది రోజుల పాటు విశేష పూజలు అందుకున్న అమ్మవార్లు నిమజ్జనంకై బయలుదేరగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొని మంగళహారతులు సమర్పించి కోరిన కోరికలు నెరవేర్చాలని ప్రార్ధించారు. ఈసందర్భంగా వివిధ కమిటీల వారు అమ్మవారికి తొమ్మిది రోజుల పాటు అలంకరించిన చీరలను ప్రధాన కూడళ్ల వద్ద వేలంపాటలు నిర్వహించగా భక్తులు పోటీలు పడి దక్కించుకున్నారు. అనంతరం పవిత్ర గోదావరి నది తీరమైన మూలకట్ట బ్రిడ్జి నందుగల గోదావరి నదిలో అమ్మవార్లను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కమిటీల వారు భవాని మాలధారణ స్వాములు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.






## జిల్లా ఆర్యవైశ్య మహసభ అధ్యక్షునిగా బుస్స దశరథం ఘన విజయం

సిరిసిల్ల బ్యూరో, అక్టోబర్ 13, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహసభ అధ్యక్షునిగా బుస్స దశరథం ఘన విజయం సాదించారు. ఆదివారం జిల్లా కేంద్రమైన సిరిసిల్ల పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో జిల్లా ఆర్యవైశ్య మహసభ ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష స్థానానికి జరిగిన ఈ ఎన్నికల్లో వేములవాడకు చెందిన బుస్స దశరథం తన సమీప ప్రత్యర్థి కట్కూరి శ్రీనివాస్‌పై గెలుపొందారు. గత పది రోజులుగా జిల్లా ఎన్నికలు హోరాహోరిగా ప్రచారం నిర్వహించారు. మొత్తం జిల్లాలో జిల్లా కౌన్సిల్ సభ్యుల ఓట్లు 141 ఉండగా మొత్తం పోలయ్యాయి. బుస్స దశరథంకు 88 ఓట్లు రాగా కట్కూరి శ్రీనివాస్‌కు 53 ఓట్లు వచ్చాయి. 35 ఓట్లతో బుస్స దశరథం ఘన విజయం సాదించారు. దశరథం గెలుపుతో ఆయన వర్గం నేతలు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎన్నికల్లో గెలుపొందిన దశరథంను జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అల్లాడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కటుకం సత్తయ్యలు దండలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్యవైశ్య నిత్రాన్న సంఘం అధ్యక్షులు బుస్స శ్రీనివాస్, వేములవాడ, సిరిసిల్ల వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారులుగా ఆర్యవైశ్య మహసభ ఉపాధ్యక్షులు ఆగిరి వెంకటేశ్, చంద రాజులు వ్యవహరించారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా దుర్గామాత నిమజ్జనం ఆదివారం రాత్రి గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. తొమ్మిది రోజుల పూజల అనంతరం కోలాటాలు ఆట పాటలతో దుర్గామాత ఊరేగింపుతో తరలివెళ్లి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు. పెద్ద ఎత్తున భక్తులు దుర్గామాత నిమజ్జనంలో పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాంపస్‌లో ఆదివారం 2003–2004లకు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 20ఏళ్ల పూర్వం ఇక్కడి పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. చాలా సంవత్సరాల తర్వాత ఒక్కరినొక్కరు కలుసుకోని సంతోషాలను పంచుకుని ఒక్కరినొక్కరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాడు విద్యనందించిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలకు చొప్పదండి విద్యార్థి ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



ఈనెల 14 నుండి జరిగే జోగులాంబ గద్వాల జిల్లా గద్వాలాలో జరిగే అండర్ 14 ఇయర్స్ ఎస్‌జిఎఫ్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనే ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) చొప్పదండి విద్యార్థి టి. తరుణ్‌కుమార్ (8వ) ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కోమురోజు కృష్ణ తెలిపారు. ఈ నెల 2న సిరిసిల్లలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ ఎంపిక పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభ కనబర్చి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక కావడం జరిగిందని అన్నారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలో పాల్గొనే టి తరుణ్‌కుమార్‌ను ఇతనికి శిక్షణ ఇచ్చిన పాఠశాల వ్యాయమ విద్య ఉపాధ్యాయుడు కె. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి అభినందిస్తూ రాష్ట్రస్థాయి పోటీలో రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ విద్యార్థి ని అభినందించారు.

## కొండగట్టులో ఘనంగా దసరా వేడుకలు

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారి ఆలయంలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దుర్గాదేవి నవరాత్రోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం ఆలయంలో అమ్మవారు శ్రీ రాజరాజేశ్వర దేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు. శ్రీ ఆంజనేయ స్వామి వారికి అభిషేకాలు, విశేష అలంకరణతో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి గరుడ వాహనంతో శావ నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో జమ్మి, షమీ పూజ ఘనంగా జరిపారు. కాగా దసరా రోజు షమీ పూజలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీ స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రామకృష్ణ రావు, ఏఈవో అంజయ్య, సూపరిండెంట్లు, అర్చకులు పాల్గొన్నారు.

## కొండగట్టులో వాహన పూజల ఆదాయం రూ. 2.67 లక్షలు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో విజయ దశమి సందర్భంగా నూతన వాహనాలతో పాటు పలు వాహనదారులు తమ వాహనాలను పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల పూజల ఆదాయం గత ఏడాది కంటే మరింత పెరిగింది. గత ఏడాది రూ. 2,67,600 ఆదాయం రాగా, ఈసారి రూ. 3,37,900 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## వీణవంక మండలంలో ఘనంగా దసరా వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండల కేంద్రంతో పాటు మండలంలోని 26 గ్రామాల్లో శనివారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వీణవంకతో పాటు పలు గ్రామాల్లో దుర్గాదేవి ని భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్ళి నిమజ్జనం చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో, గ్రామ పొలిమేరలలో పండితులు, గ్రామస్థుల సమక్షంలో షమీ పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిపి రేణుక తిరుపతి రెడ్డి, మాజీ జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డితో పాటు వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల పక్షపాతి ప్రొఫెసర్ సాయిబాబా

### జెఎసి నేతల సంతాపం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: దేశంలో పీడిత, తాడిత ప్రజల పక్షాపాతి ఢిల్లీ యూనవర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా ఆకాల మరణం బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎంతో తీరని లోటని హుజురాబాద్ జెఎసి నేతలు పల్కాల ఈశ్వర్‌రెడ్డి, భీమోజు సదానందం, వేల్పుల రత్నంలు ఆవేదన వ్యక్తం చేసారు. ప్రొఫెసర్ సాయిబాబా అనారోగ్యంతో మృతి చెందడం పట్ల వారు తీవ్ర ద్రిగ్బాంతిని వ్యక్తం చేసారు. ఆదివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌక్‌లో సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కొవత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి నేతలు మాట్లాడుతూ ప్రజాస్వామిక తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక్షంగా పాల్గొని, ఏ.ఐ.పి.ఆర్.ఎఫ్. కన్వీనర్‌గా ఉంటూనే తెలంగాణ ఉద్యమం న్యాయబద్ధమైనదని, ప్రజల పక్షాన నిలిచి ఉద్యమాన్ని బలపర్చిన వ్యక్తి ప్రొఫెసర్ సాయిబాబా మరణవార్తను తెలంగాణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉంటూనే మెరుగైన సమాజం కోసం ప్రజాస్వామ్యతమైన భవిష్యత్తు కోసం సమానసమాజాన్ని ఏర్పాటు చేయాలని కలలుకన్న అభ్యుదయ వాది సాయిబాబా అని వారు



కొనియాడారు. ఆదివాసీల మీద, దళితుల మీద, పేదల మీద జరుగుతున్న దోపిడి, అనిచివేతను నాటి నుండి నేటి వరకు వ్యతిరేకించడాన్ని, అడవిలోని ఖనిజ సంపదను, గనుల దోపిడి కోసం జరుగుతున్న అపరేషన్ గ్రీన్ హంట్, అపరేషన్ కగార్‌లను వ్యతిరేకించిన వ్యక్తి సాయిబాబా అని జెఎసి నేతలు గుర్తు చేసారు. సాయిబాబా అంటున్న ప్రతిఘటను సహించలేని ప్రభుత్వం అతనికి మావోయిస్టు పార్టీలతో సంబంధం ఉన్నాయని, బూటకపు కేసులో ఆయనను ఇరికించి పది సంవత్సరాల పాటు కౄరమైన నిర్బాందాన్ని ప్రయోగించి, అండాసెల్‌లో బందించారని వారు అన్నారు. ఉద్యోగం నుంచి తొలగించి, నేరనిరూపన కాకున్న విచారణనే శిక్షగా మలిచారని, 90శాతం వికలాంగుడు అనే జాలి, దయ, కరుణ కూడ లేకుండా అతనికి అవసరమైన మందులను కూడా అందకుండా చేసారని, జెఎసి నేతలు పేర్కొన్నారు. 2015లో అరెస్టు కావడానికి ముందు ఆరోగ్యంగా ఉన్న సాయిబాబాను జైల్‌లోకి వెళ్లాక రోజుకు 26 ట్యాబెలెట్లు వేసుకునే పరిస్థితిలోకి వచ్చాడని, రెండు సార్లు కోవిడ్ బారిన, మరోసారి స్వైన్‌ఫ్లూ బారినపడిన ఆయన పట్ల పాలకుల దోరణి మారలేదని జెఎసి నేతలు ఆవేదన వ్యక్తం చేసారు. స్వయంగా కాలకృత్యాలు కూడా తీర్చుకోలేని ఒక వికలాంగుడి పట్ల ఇంత కౄరమైన విధానాన్ని అవలంబించడం, ఈ దేశ ప్రజాస్వామ్య పతనవస్థకు ఒక ఉదాహరణగా చెప్పవచ్చని జెఎసి నేతలు అభిప్రాయపడ్డారు. ఇది సాయిబాబా మరణం కాదే కాదని, ఇది ముమ్మాటికి ప్రభుత్వం చేసిన వ్యవస్థాకృతమైన హత్యఅని, వారు అరోపించారు. ఈ దేశంలో ప్రజాస్వామికమైన హత్యలు రోజురోజుకు కాలరాయబడుతున్న ఈ సమయంలో సాయిబాబా లాంటి అలోచనపరుడు, మేధావి, ఉద్యమకారుడు చనిపోవడం అనేది భారతదేశ ప్రజల హక్కుల ఉద్యమానికి జరిగిన పెద్ద నష్టమని జెఎసి నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో జెఎసి నేతలు పోడిశెట్టి వెంకట్రాజం, పట్టెం కుమారస్వామి, కొల్లూరి భిక్షపతి, రవీందర్, వేల్పుల ప్రభాకర్, రాం సారయ్య, మిడిదొడ్డి శ్రీనివాస్, తునికి సమ్మయ్య, నమిండ్ల రవీందర్, మోరే సతీష్, ఒడెలుతో పాటు పలువురు పాల్గొన్నారు.

# దసరా దావత్‌లతో షురూ అయిన.. పంచాయితీ ఎన్నికల సందండి..

### కులగణనకు సర్కార్.. 60రోజుల వ్యవధి విధించడంతో.. అశావాహుల్లో సంబరాలు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

దసరా పండుగ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా కులగణన చేపట్టేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేసారు. రెండునెలల్లో (60రోజుల్లో) యుద్ధ ప్రాతిపదికన కులగణన 85వేల మంది ప్రభుత్వ ఉద్యోగులతో, ఏకకాలంలో పూర్తి చేసి, డిసెంబర్ 9 కల్లా రిజర్వేషన్లు ఖరారు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేయడంతో, తెలంగాణ పల్లెల్లో అందులో ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని గ్రామాలలో శనివారం దసరా





పండుగనాడే.. గ్రామ సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటి చేసే అభ్యర్థులు దావత్‌లు షురూ చేసారు. శనివారం గ్రామాలలో ఎక్కడ చూసిన దసరా పండుగ పలకరింపులే.. దసరా పండుక్కు ఎక్కడెక్కడో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తూ.. ఊరుకుల, పరుగుల జీవితంలో దసరాకు సొంతుళ్లకు చేరుకోవడం బంధువులను, దోస్తులను కలిసి ఊరంత తిరగడం కనిపించింది.. ఏ రాజయ్య బావా.. ఎప్పుడు వచ్చినవ్..? అంత మంచిదేనా..? అంటూ పలకరింపులు గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సమరానికి దారులు వేసాయి. తెలిసిన వారందరిని చోట, మోట నాయకులు వివిధ రాజకీయ పార్టీల వారు గతంలో పనిచేసిన మాజీ సర్పంచులు ఊర్ల నుండి గ్రామాలకు వచ్చిన వారిని మందలించి, మచ్చిక చేసుకోవడానికి ప్రయత్నాలు చేసారు.

మరికొన్ని చోట్ల రెండడుగులు ముందుకేసి, మేకలను, గొర్రెపోతులను కోసి, జర గ్రామంలో పేరున్న పెద్ద మనుషులకు మాంసం కుప్ప, ఫుల్ బాటిళ్లు గ్రామాలలో పంపిణీ చేసిన సంఘటనలు ఉన్నాయి. మరికొన్ని చోట్ల.. ఎటు పోతున్నావ్ బావా..? రారాదు.. బుక్కెడు మందు తాగిపోతువ్..? అంటూ ప్రాదేయపడుతూ.. తీసుకెళ్లి పార్టీలు ఇచ్చారు. కులగణన రేపు, మాపో షురూ అయితున్నది.. మన ఊర్లో మన కులపోళ్లే అధికంగా ఉన్నరు.. మహిళ రిజర్వేషన్ అయితే బావా.. మీ చెల్లిని సర్పంచ్‌గా నిలబెడుతా...? లేకపోతే ఎప్పటిలాగే నేనే ఈ సారి సర్పంచ్‌గా నిలబడతా.. అంటూ మాటల సంబరంలో సీసాల మూతలు ఇప్పి.. అర్ధరాత్రి వరకు దసరా దావత్‌లు పంచాయితీ ఎన్నికలను దృష్టిన పెట్టుకుని ముందుకు సాగాయి. ఆదివారం సైతం ఎక్కడ చూసిన గ్రామాలలో దావత్‌ల సన్నివేశాలు కనిపించాయి. మరికొన్ని గ్రామాలలో రాజకీయాలలో అనుభవం ఉన్నవారు, ఇప్పటికే పలు పదవులు అనుభవించిన వారు తమ రాజకీయ భవిష్యత్తు ఇంతటితోనే ముగిసిపోకుండ వ్యూహ, ప్రతివ్యూహలతో సమాలోచనలు చేస్తూ.. తమ రాజకీయ ప్రత్యర్థులతో మనసు వప్పి మాట్లాడుతూ అన్న,.. మన ఊర్లో సర్పంచ్‌గిరి రిజర్వేషన్ అయితే నువ్వు నాకు సపోర్టు చేయి.. రేపు నేను గెలిచాక ఎంపిటిసిగా గానీ, జెడ్పిటిసిగా గానీ.. సింగిల్ విండో అధ్యక్ష పదవికి కోసం గానీ, నీటి సంఘం అధ్యక్షునిగా గానీ.. నీకు పూర్తిగా సహకరిస్తా.. అంటూ దావత్‌లో పాల్గొన్న నాయకులు చేతుల్లో చేయిలు వేసుకుని ఒట్లు పెట్టించుకున్నారు. మరికొన్ని గ్రామాలలో లచ్చయ్య బావా.. సర్పంచ్‌గా మనం గెలవకున్న పర్వాలేదు.. ఎట్టిపరిస్థితుల్లో గాయన మాత్రం గెలవకుండా మనమంత కలిసికట్టుగా నాలుగు రూపాయలు ఖర్చు అయిన మంచిదే.. ఆయనను ఒడగట్టడానికే మనం కలిసి పనిచేద్దామని మరికొన్ని ప్రాంతాలలో ప్రమాణాలు, ఇమానాలు చేయించుకున్నారు. ఏదిఎమైనప్పటికి మరో 4 నెలల్లో పంచాయితీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా దసరా పండుగ రోజున గ్రామాలలో ఒక్కసారిగా దావత్‌లతో ప్రారంభమైనట్లయింది. గ్రామాలకు వచ్చిన సుదూర ప్రాంతాల నుండి వచ్చిన పేర్లు, ఫోన్‌నెంబర్లు ఆదివారం నాడు చాలా గ్రామాలలో సర్పంచ్‌గా పోటీ చేసే అనుమాయిలు రాసి పెట్టుకున్నారు. దీపావళి పండుక్కు.. వచ్చిన రాకపోయిన పంచాయితీ ఎన్నికల వరకు రాను.. పోను.. బస్సు, రైలు ప్రయాణాల ఖర్చులకు ఫోన్‌పే, గూగుల్‌పేలో పైసలు కొడుతామని సర్పంచ్‌గా పోటీ చేసే అశవాహులు ఇప్పటికే ప్రచారంలో ఒక్క అడుగు ముందుకేసి దూసుకుపోతున్నారు.

# కనుల పండువగా 'శ్రీసాయి' 106వ పుణ్యతిథి వేడుకలు

**- సాయి నామ స్మరణతో మారుమ్రోగిన ఆలయం**





**కోరుట్ల, ప్రభాతవార్త**

రెండవ షిర్డీ క్షేత్రంగా విరాజిల్లుతున్న కోరుట్ల శ్రీసాయి ఆలయంలో సాయి బాబా 106వ పుణ్యతిథి వేడుకలు వైభవంగా 'శ్రీసాయి' పుణ్యతిథి వేడుకలు కనుల పండువగా జరిగాయి. కోరుట్లలోని సాయి క్షేత్రంలో విజయదశమి తెల్లవారి ప్రతి సంవత్సరం జరిగే సాయి పుణ్యతిథి సందర్భంగా ఆలయంలో నిర్వహించే ఈ వేడుకకు సుమారు 20వేల మంది భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఉత్సవంలో భాగంగా సాయి మూలవిరాట్టుకు సుప్రభాత సేవతో పాటూ పంచామృతాభిషేకాలు, ప్రత్యేక అర్చనలు శాస్త్రోకంగా నిర్వహించారు. కాకడ హారతితో కార్యక్రమాలు మొదలు కాగా శేజారతితో పుణ్యతిథి వేడుకలు ముగిసాయి. శాంతి యజ్ఞం, సాయి సచ్చరిత్ర, విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణాలు, భజనలు నిర్వహించారు. మధ్యాహ్నం 12గంటలకు పల్లకి సేవ చేపట్టారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్, కోరుట్ల నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావులు పాల్గొని పూజలు నిర్వహించుకోగా ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ప్రముఖులకు ఆలయం పక్షాన స్వామివారి శేషవస్త్రాలు, ప్రసాదం అందించి సన్మానించారు. కాగా సాయి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కోరుట్ల సీఐ సురేష్‌బాబు, ఎస్సై శ్రీకాంత్‌ల నేతృత్వంలో పోలీస్ సిబ్బంది రక్షణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, పలు పార్టీల నాయకులు, పరిసర ప్రాంతవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# కమలాపూర్ మండల వ్యాప్తంగా అంగరంగ వైభవంగా దసరా ఉత్సవాలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజల మధ్య ఐక్యత, సామరసత్యను చాటుతూ దసరా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో ఎంపిడివో బాబు, సిఐ హరికృష్ణ సమక్షంలో గడి వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆయుధ పూజ చేసిన అనంతరం జమ్మి పూజ చేసి ఒకరినొకకు జమ్మిని పంచుకున్నారు. ఈ దసరా పండుగ సందర్భంగా కమలాపూర్ మండలంలోని ప్రజలందరికి సిఐ హరికృష్ణ, ఎంపిడివో బాబు ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

**- గూడూరులో....**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో ప్రజల మధ్య ఐక్యత, సామరస్యతను చాటుతూ దసరా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, మాజీ ఎంపిటిసి లక్ష్మి రవీందర్, అన్ని కుల సంఘాల పెద్ద మనుషుల ఆధ్వర్యంలో భూలక్ష్మి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత ఆయుధ పూజ చేశారు. అనంతరం గ్రామ కొట్టాల వద్ద ఏర్పాటు చేసిన జమ్మి కొమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మిని పంచుకోని దసరా పండుగ శుభకాంక్షలు తెలుపుకున్నారు. తర్వాత ఊరేగింపుగా డప్పుచప్పుళ్ళ మధ్య శివాలయం వద్దకు వెళ్ళి శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల సంఘాల పెద్ద మనుషులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు ఇంత అంగరంగ వైభవంగా జరుగుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఎంపిడివో బాబు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా దసరా వేడుకలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**





విజయ దశమి దసరా పర్వదిన వేడుకలు శనివారం గంబీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు గ్రామాలలో దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. దసరా పర్వదినం పురస్కరించుకుని పలు గ్రామాలలో శమిపూజ నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు శమి పూజలో పాల్గొని ఒక్కరినొక్కరుకు బంగారాన్ని పంచుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండల కేంద్రంలో దసరా పర్వదినం పురస్కరించుకుని శ్రీ సీతారామస్వామిని షావపై ఊరేగించారు. పెద్ద ఎత్తున భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులు సమర్పించారు. మార్గదర్శి యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన దుర్గామాత ఎదుట రావణాసురుని దహనం చేశారు. పెద్ద ఎత్తున ప్రజలు రావణాసురుని దహనాన్ని తిలకించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవ వేడుకలు

**జూలపల్లి, ప్రభాతవార్త :**



జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విజయదశమి వేడుకలు అట్ట హాసంగా నిర్వహించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని 100వ సంవత్సరంలో అడుగిడిన సందర్భంగా గ్రామ పురవిధుల్లో స్వయం సేవకులు ఘోష్ వాయిధ్యాలతో పద సంచలన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విభాగ్ గ్రామీణ వికాస్ ప్రముఖ్ జంఘపెల్లి రాజేష్ మాట్లాడుతూ విజయదశమి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం శమి పూజ శమి వితరణ చేసి ఒకరికొకరు విజయదశమి శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. మందోట ఆవరణలో ధర్మ ధ్వజం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ్ శారీరక్ ప్రముఖ్ సామల కిరణ్,ఖండ కార్యవాహ పాటకుల మహిపాల్,ధర్మాచారి శ్రీకాంత్,ప్రసాద్,సాగర్,బిజేపి నాయకులు గొట్టె ముక్కల సురేష్ రెడ్డి,కొప్పుల మహేష్,పెంట లచ్చయ్య సింగ్,గ్రామ ప్రజలు,స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త



## ఎడ్ల బండిపై ఊరేగిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ప్రభాతవార్త.**



దసరా ఉత్సవాలను పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి వీధిలో ఎంతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎడ్ల బండిపై వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉత్సాహంగా శనివారం ఊరేగారు. ఈసందర్భంగా పట్టణంలోని పలు వీధులలో ఎడ్ల కచ్చురంపై స్థానిక కాంగ్రెస్ నేలతో కలిసి అభివాదం చేసుకుంటూ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ప్రజలందరూ సంతోషంగా ఉండాలని దుర్గాదేవి అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, పట్టణ కాంగ్రెస్ పార్ట అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులున్నారు.

## అలాయ్, బలాయ్‌లో పాల్గొన్న బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



మాజీ గవర్నర్, బిజెపి సీనియర్ నేత బండారు దత్తాత్రేయ ప్రత్యేక ఆహ్వానం మేరకు అలాయ్ బలాయ్ కార్యక్రమంలో బిజెపి రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నాయకులు ఏకతాటిపైకి వచ్చి కలిసి ప్రజల కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం కలిసి మెలసి పని చేయాలనే ఉద్దేశ్యంతో ఒకరికొకరు ఆలింగనం చేసుకొనే కార్యమ్రమే అలాయ్ బలాయ్ అని, పార్టీలు ఏవైనా సరే కండువాలు పక్కన పెట్టి అందరినీ కలిపేది అలాయ్ బలాయ్ అని అన్నారు. అన్ని పార్టీల వారితో స్నేహపూర్వకంగా మెలగడం దత్తనకే చెల్లిందని సంధ్యారాణి ఈ సందర్భంగా అన్నారు.

## ఘనంగా 106 సాయి పుణ్యతిథి వేడుకలు

**మెట్‌పల్లి, ప్రభాతవార్త:**

పట్టణంలోని సాయిరాం నగర్‌లోని సాయిబాబా దేవాలయంలో ఆదివారం 106వ పుణ్యతిథి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమాల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్, ఆలయ నిర్మాణ కర్త, ఆలయ కమిటీ శాశ్వత అధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద పాల్గొన్నారు. ఆధ్యాత్మిక గాన కచేరి భక్తులను అలంరిచింది. ఈ కార్యక్రమంలో మహజన్ నర్సంలు, దొంతుల నాగభూషణం, పవన్, నర్సింగ్ రావు, మైలారాపు లింబాద్రి, మద్రి భ్కార్, కూరాకుల గణేష్, గుండ రాకేష్ గంప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విద్యార్థినిని అభినందించిన సిఐ

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డుకు చెందిన ఆకునూరు స్వరూప రాజుల మొదటి కుమారుడు ఆకునూరు వినయ్ ఒకటి కాదు,,, రెండు కాదు,,,, ఒక సంవత్సర కాలంలోనే నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో మర్యాపూర్వకంగా పిలిచి శాలువాతో సత్కరించి పూల బొకేతో జమ్మికుంట సిఐ వరంగంటి రవి ఘనంగా అభినందించారు. 2023వ సంవత్సరంలో కేంద్రీయ విద్యాలయంలో టిజిటి(పి,హెచ్ఈ), 2024 ఫిబ్రవరిలో గురుకులం స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ (పిడి) ఇటీవల వెలువడిన డిఎస్సి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పిఈటి) కరీంనగర్ జిల్లా మొదటి విజేత, డిఎస్సి స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... పట్టుల ఉంటే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించిన వినయ్ యువతకు ఆదర్శమని అన్నారు. వినయ్ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థిని, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా కావాలని కోరారు. యువత చెడు వ్యసనాలకు లోను కాకుండా తల్లిదండ్రుల కలలను సాకారం చేసే విధంగా సన్మార్గంలో నడవాలని కోరారు. వినయ్ చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో, యూనివర్సిటీల్లో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల పూర్వ విద్యార్థులు అంబాల ప్రభాకర్, దొడ్డ కుమారస్వామి, శనిగరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి స్వచ్ఛంధ సంస్థ 25వ వార్షికోత్సవంలో కోలాట పోటీలు

కమలాపూర్, ప్రభాత వార్త:

దసరా పండుగ సందర్భంగా ప్రగతి యువజన సంక్షేమ సంఘం, ప్రగతి స్వచ్ఛంధ సంస్థ 25వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం మహిళలకు కోలాటం పోటీలు నిర్వహించారు. పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అందరిని ఆకట్టుకునేలా కోలాటం ప్రదర్శన చేశారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రామంజేయ కోలాట బృందం మొదటి బహుమతిని కైవసం చేసుకున్నారు. శ్రీ కృష్ణ యాదవ్ కళా బృందం రెండో బహుమతి, శివరామ కృష్ణ కోలాట బృందం మూడో బహుమతి గెలుపొందారు. ఈ విజేతలకు కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, యువజన సంఘం అధ్యక్షుడు బాలసాని కుమారస్వామి, యూత్ సభ్యులు చేతుల మీదుగా విజేతలకు నగదు బహుమతులు అందించారు. అనంతరం బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారులు జక్కు కృష్ణమూర్తి, బూడిద సురేందర్, యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు పబ్బు సతీష్, యూత్ గౌరవ అధ్యక్షులు బాలసాని దేవేందర్,



యూత్ ఉపాధ్యక్షులు తోడేటి సుందర్, పబ్బు జగన్, ప్రధాన కార్యదర్శి పబ్బు అశోక్, సభ్యులు కండి కరుణ్, పచ్చిమట్ల కుమారస్వామి, రాజేందర్, పెరుమాండ్ల ఓంకేష్, ముకేష్, కొత్తకొండ శ్రీకాంత్, మంద రాజేష్ కుమార్, ఈటల రమేష్, పబ్బు శ్రీకాంత్, నాగరాజు, మంద రాజు, తోడేటి కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఊరేగింపు... నిమజ్జనం

కమలాపూర్, ప్రభాత వార్త:

శరన్నవరాత్రుల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవి విగ్రహాలను శనివారం గూడూరు చెరువులో నిమజ్జనం చేశారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామంలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్, శ్రీ రామకృష్ణ పరమహంస భక్తుల ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలి వద్ద ప్రతిష్టాపన చేసిన దుర్గామాతకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం దుర్గామాత మండలి వద్ద ప్రత్యేక పూజలు అందుకున్న దుర్గాదేవి వద్ద గల లడ్డు వేలంపాట నిర్వహించగా వంగ పోశాలు రూ. 6600 దుర్గామాత లడ్డును దక్కించుకున్నారు. దుర్గామాత పట్టు వస్త్రాలను లక్కీ డ్రాలో భాషబోయిన అరుణ దక్కించుకున్నారు. విగ్రహం ను గ్రామంలో శోభయాత్రను పలు వీధుల గుండా నిర్వహించారు. డిజె పాటలతో అధిక సంఖ్యలో భక్తులు, యువతి, యువకులు పాల్గొని నృత్యాలతో, చిన్నారుల కోలాటాలతో గ్రామ వీధుల గుండా దుర్గామాత ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. అందరూ చల్లగా ఉండాలని దేవీ ఆశీస్సులు కోరారు. అనంతరం చెరువు కట్ట అమ్మవారికి అభిషేకం చేసి హారతులు ఇచ్చి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు, మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ప్రయోజకులు అవుతారు

### -- వీణవంక ను ప్రపంచ పటంలో చూపించాలి

### -- యుప్ టివి అధినేత ఉదయ్‌నందన్ రెడ్డి

వీణవంక, ప్రభాత వార్త:

ప్రతి విద్యార్థి సమగ్ర విద్యనభ్యసించడం ద్వారా ప్రయోజకులై వీణవంకను ప్రపంచ పటంలో చూపించాలని యుప్ టివి అధినేత ఉదయ్‌నందన్ రెడ్డి అన్నారు. దసరా సందర్భంగా శనివారం తన స్వగృహంలో ఉదయ్‌నందన్ రెడ్డి, టూరిటో సిబ్బందితో పాటు గ్రామస్తులతో షమీపూజ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో తన తాతగారు స్వర్గీయ పాడి సుధాకర్ రెడ్డి సామాజిక సేవను స్ఫూర్తిగా తీసుకొని 2006 నుండి పేద విద్యార్థులు చదువులో మంచి ప్రతిభ కనబరిచి మంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దబడాలని, నెలకు ఒక విద్యార్థికి వేయి చొప్పున 220 మంది విద్యార్థులకు ఉపకార వేతనాలను అందించారు. ఈ ఉపకార వేతనాలను విద్యార్థుల తల్లిదండ్రులు విద్య కోసం ఖర్చు చేయాలని వివరించారు.



**ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలి**

-- మాజీ జడ్పిటిసి...

యుప్ టివి వ్యవస్థాపకుడు పాడి ఉదయ్ నందన్ రెడ్డి కష్టపడి చదివి ప్రపంచ దేశాల్లో అత్యధిక వేతనంతో జీతం తీసుకున్న వ్యక్తి అని, నావలె కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని, ఎక్కడ లేని విధంగా ఉపకార వేతనాలను అందిస్తున్నాడని, అతన్ని మీరంతా స్ఫూర్తిగా తీసుకొని ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టూరిటో సంస్థ సిబ్బంది, వివిధ గ్రామాల శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న కరీంనగర్ జడ్జీ

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం కరీంనగర్ జిల్లా ఎస్సి, ఎస్టి సెషన్స్ కోర్టు జడ్జి నీరజ కుటుంబ సమేతంగా వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహా మండపంలో జడ్జి దంపతులకు ఆలయ అర్చకులు ఆశీర్వాదాలు అందించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధానాచార్యులు రామకష్ణ, ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్ లు పాల్గొన్నారు.

## మల్యాలలో ఘనంగా దసరా ఉత్సవాలు

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. దేవి శరన్నవరోత్సవాల ముగింపు వేడుకలను వైభవంగా నిర్వహించారు. నవరోత్రోత్సవాల సందర్భంగా పలుచోట్ల నెల కొల్పిన దుర్గామాతల కు విశేష పూజలను నిర్వహించిన అనంతరం పట్టణంలో దుర్గామాత చేతిలో మహిషాసుర మర్దనం అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భవానీ భక్తులు నృత్యాలు, కోలాటాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు

**ఘనంగా షమీ పూజలు....**

దసరా సందర్భంగా షమీ (జమ్మి) పూజలు ఘనంగా జరిపారు. మల్యాలలో ఎటువంటి అల్లర్లు లేకుండా బురుజు వద్ద భారీ కేడింగ్ తో కట్టుదిట్టమైన పోలీస్ భద్రత ఏర్పాట్ల మధ్య ఆయుధ షమీ పూజలను నిర్వహించారు. అనంతరం జమ్మిఆకుతో ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు.

## జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఘనంగా ఆయుధ పూజ

జమ్మికుంట, ప్రభాత వార్త:

విజయదశమి సందర్భంగా జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో సిఐ వరంగంటి రవి ఆధ్వర్యంలో ఆయుధపూజ నిర్వహించారు. ఈ ఆయుధ పూజలో ఎస్ఐ ఆరోగ్యంతో పాటు స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.... జమ్మికుంట పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో ఉన్న ప్రజలందరికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు దసరా పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు తలపెట్టిన మంచి పని విజయంతో ముగియాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సిబ్బంది ఒకరికొకరు జమ్మి అందించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# దసరా ఉత్సవాల వేళ... యువకుల ఘర్షణ !

**- బెంబేలెత్తిన ప్రేక్షకులు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఓ వైపు దసరా ఉత్సవాలు స్టేడియంలో ఘనంగా జరుగుతున్నాయి. చుట్టూ జనంతో కోలాహలం, మరోవైపు అధికారుల బందోబస్తు... ఇంత మంది ఉన్న కనీసం భయం లేని కొంత మంది యువకులు మద్యం మత్తులో సినిమా తరహాలో ఫైటింగ్ చేస్తున్న వారిని కట్టడి చేసే వారే కరువయ్యారు. ఈ సంఘటన పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో కొంత మంది యువకులు మద్యం మత్తులో స్టేడియంలో జనసంవారం మధ్య ఘర్షణకు దిగారు. ఈ సంఘటనతో ఒక్కసారిగా ఉత్సవాలకు వచ్చిన ప్రజలు, పిల్లలు భయభ్రాంతులకు గురయ్యారు. అయితే వారిని అడ్డుకోవాల్సిన వారే లేకపోవడంతో చూస్తూ ఉండిపోవాల్సిన వారే లేకపోవడంతో చూస్తూ ఉండి పోవాల్సిన పరిస్థితి నెలకొందని పలువురు



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై స్థానిక ప్రజల నుంచి తీవ్ర స్థాయిలో విమర్శలు వినిపిస్తున్నాయి.

## కొత్త రాజిరెడ్డి మరణం టిడిపికి తీరని లోటు

గోదావరిఖని, ప్రభాతవార్త.



టిడిపి రామగుండం నియోజక వర్గ సీనియర్ నాయకుడు కొత్తరాజిరెడ్డి మరణం పార్టీకి తీరని లోటని నాయకులు అన్నారు. ఆదివారం కొత్త రాజిరెడ్డి భౌతిక కాయాన్ని టిడిపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా భౌతిక కాయంపై టిడిపి జెండాను కప్పి ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకున్నారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. నివాళి అర్పించిన వారిలో టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు, నాయకులు ముదిగంటి దామోదర్ రెడ్డి, గుండబోయిన ఒదెలు, పెగడపల్లి రాజనర్సు, సుందిళ్ల స్వామి తదితరులున్నారు.

## జై భారత్ హనుమాన్ అకాడ ప్రదర్శన

గోదావరిఖని, ప్రభాతవార్త.



విజయ దశమిని పురస్కరించుకొని జై భారత్ హనుమాన్ అకాడ ప్రదర్శనలు ఆదివారం జరిగాయి. స్థానిక హనుమాన్ నగర్, విద్యా నగర్ 2 నుంచి హనుమాన్ నగర్, చౌరస్తా మీదుగా స్టేడియం వరకు ఊరేగింపుగా ప్రదర్శనలు నిర్వహించుకుంటూ వెళ్లారు. ఈ అకాడ ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వస్తాద్ మచ్చ శంకర్, కండే సమ్మయ్య, శ్రీనివాస్, విశ్వాస్, జనగామ శ్రీనివాస్, నవీన్, శిరీష, తరుణ్, సాయి, రవితేజ, శ్రీనివాస్, రంజిత్‌తోపాటు 20 మంది ఆడపిల్లలు, 30 మంది అబ్బాయిలున్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబా మరణం బాధాకరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రొఫెసర్ సాయి బాబా మరణం బాధాకమని సిపిఐఎంఎల్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ కార్యదర్శి జూపాక శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రొఫెసర్ సాయి బాబా శస్త్ర చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండె పోటుతో మరణించడం దేశానికి, పౌరులకు, ఆదివాసులకు, దళితులకు, మైనారిటీలకు, పేద వర్గాలకు, కార్మిక వర్గానికి తీరని నష్టమని పేర్కొన్నారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపాన్ని ఆయన వ్యక్త పరిచారు.

## నల్ల బంగారు నేలపై విరబూసిన ఎర్రని మందారం గుండా మల్లేష్

గోదావరిఖని, ప్రభాతవార్త.



నల్ల బంగారు నేలపై విరబూసిన ఎర్రని మందారం కమ్యూనిస్ట్ అగ్రనేత గుండా మల్లేష్ అని సిపిఐ సీనియర్ నాయకులు, ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి కె.స్వామి, ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్‌లు అన్నారు. గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో ఆదివారం సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో కమ్యూనిస్ట్ అగ్రనేత గుండా మల్లేష్ 4వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గుండా మల్లేష్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన వారితోపాటు డిహెచ్‌పిఎస్ జిల్లా పూర్వ అధ్యక్షులు కందుకూరి రాజరత్నం, సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్‌లు మాట్లాడారు. అలుపెరగని పోరాట యోధుడు, పేదల పెన్నిధి గుండా మల్లేష్ అని కొనియాడారు. వారు చేసిన త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియజేస్తూ పార్టీని, ప్రజా సంఘాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ళపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, మడికొండ ఓదెమ్మ, ఆసాల రమ, ఇనుముల రాజమౌళి, ఎర్రల రాజయ్య, మార్కపురి సూర్య, రేణికుంట్ల ప్రీతం, శివ, జగన్, భాగ్య, చిలుముల రాజయ్య, జైపాల్ రెడ్డి తదితరులున్నారు.

## దుర్గాదేవి అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లిలోని చీకురాయి ఎక్స్ రోడ్డులో భజరంగ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను, అన్నప్రసాద పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సెలర్ ఎరుకల రమేష్ కల్పన, యూత్ నాయకులు అనిల్ కుమార్, భూమేందర్, సంపత్, అనిల్, శ్రావణ్ కుమార్, కిరణ్, రిషి, పండు, చరణలతోపాటు నరేందర్, శ్రీనివాస్, మల్లయ్య, స్వతంత్ర కుమార్, శంకర్ తదితరులున్నారు. సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని సంప్రదాయ నృత్యాలు చేసిన చిన్నారులకు ఈ సందర్భంగా బహుమతులను పంపిణీ చేశారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## పీడిత ప్రజల పక్షపాతి ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పీడిత ప్రజల పక్షపాతి ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా అని తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ కన్వీనర్, కో కన్వీనర్‌లు గుమ్మడి కొమురయ్య, గాండ్ల మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ప్రొఫెసర్ జిఎన్‌సాయిబాబా శనివారం అనారోగ్య కారణాలతో నిమ్స్‌లో కన్నుమూశారని, ఆయన మరణం పట్ల వారు ఒక ప్రకటనలో తమ సంతాపాన్ని వ్యక్త పరిచారు. వేలాది మందిని నిర్వాసితులను చేసే పోలవరం వ్యతిరేక ఉద్యమం, దేశ వ్యాప్తంగా అనేక పౌర, ప్రజాస్వామిక ఉద్యమాలు, సభలు, సమావేశాలలో పాల్గొని పీడిత ప్రజల గొంతుకగా నిలిచాడని తెలిపారు. సాయిబాబా లేని లోటు ప్రజా ఉద్యమాలకు, పీడిత ప్రజలకు తీరని లోటని, కానీ ప్రజలే చరిత్ర నిర్మాతలని, సాయి బాబా ఆశయాలను కొనసాగించడమే సాయిబాబాకు మనమిచ్చే ఘనమైన నివాళని, ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు.

## ఘనంగా దుర్గామాత దేవి నిమజ్జన వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



దుర్గాదేవి నవరాత్రుత్సవాలను పురస్కరించుకొని తొమ్మిది రోజులుగా దుర్గాదేవి వివిధ అవతారాలలో దర్శనం ఇవ్వడంతో భక్తులు పూజలు నిర్వహించి, తొమ్మిది రోజులు భవానీ మాలతో ఉపవాస దీక్షను తీసుకొని అమ్మవారిని కొలిచారు. ఆదివారం దుర్గాదేవి నిమజ్జన వేడుకలను ఘనంగా, అంగరంగ వైభవంగా మహిళలు కోలాటాలతో నృత్యాలు చేస్తూ అమ్మవారిని సాగ ద్రోలి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని జవహర్ నగర్, పూసాలలోని భక్త మార్కండేయ దేవాలయంలో దుర్గామాతను, సుభాష్ నగర్, శాస్త్రి నగర్‌లోని దుర్గామాతను నిమజ్జనం చేశారు.

## ఒక స్ట్రక్చర్ సమావేశాన్ని కొల్పోయిన గుర్తింపు సంఘం

గోదావరిఖని, ప్రభాతవార్త.

యాజమాన్యం నిర్వహించిన ఎన్నికలలో ఎఐటియుసి గుర్తింపు సంఘంగా గెలిచి నేటికి 9 నెలలు గడిచిన సిఐటియు చేసిన పోరాటం మేరకు యాజమాన్యం రెండు సంవత్సరాలకే గుర్తింపు పత్రం ఇచ్చి ప్రతి నెల రెండవ మంగళవారం ఏరియా లెవెల్‌లో స్ట్రక్చర్‌సమావేశాలు నిర్వహిస్తామని చెపి సర్క్యూలర్ ఇచ్చిన గెలిచిన సంఘం స్ట్రక్చరల్ మీటింగ్‌లో మాట్లాడాల్సిన కార్మికుల సమస్యలపై పట్టింపు లేకుండా యాజమాన్యం నిర్వహిస్తున్న బడాఖానాపాపే వ్యతిరేకిస్తున్నామంటూనే కార్యక్రమాల్లో వేదికలపై ఉంటున్న తీరు సరైంది కాదని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆర్జీ 1 బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, కార్యదర్శి మెండె శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే లాభాల విషయంలో గుర్తింపు సంఘంగా విఫలం అయ్యారని, ఇప్పటికే మీకున్న రెండు సంవత్సరాల కాలంలో ఒక స్ట్రక్చర్ మీటింగ్‌ను కోల్పోయారని, వెంటనే యాజమాన్యంను కార్మికుల సమస్యల పరిష్కారంపై ఈ నెలలోనైనా స్ట్రక్చర్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# భక్తిశ్రద్ధలతో విజయదశమి వేడుకలు

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు
### శమీ దర్శనానికి తరలివచ్చిన జనం
### అన్ని గ్రామాల్లో పండుగ సందడి

**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి (దసరా) వేడుకలను శనివారం చిట్యాల మండల వ్యాప్తంగా అన్నీ గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా జరుపుకున్నారు. హిందువులు అత్యంత పెద్ద పండుగగా భావించే దసరాకు తమ ఆడపడుచులను ఇళ్లకు పిలిపించుకొని కుటుంబ సభ్యులంతా ఆనందంగా గడిపారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు వెళ్లి స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి, గోత్రనామార్చనలు చేయించుకున్నారు. అలాగే వాహనాలు, ఆయుధాలకు పూజలు చేశారు. దీంతో ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. సాయంత్రం వేళ నూతన వస్త్రాలు ధరించి, ఆయా గ్రామాల్లోని ప్రజలు శోభాయాత్రగా వెళ్లి పాలపిట్టను దర్శించుకొని, శమీ వృక్షాల వద్ద శమీ శ్లోకంతో పాటు తమ గోత్రనామాలతో కుటుంబ సభ్యుల పేర్లతో, తమ మనసులోని కోరికలను కాగితాలపై రాసి శమీ వృక్షానికి వేలాడదీసారు.



అనంతరం పది తలల రావణసురుడి ప్రతిమను దహనం చేసి చెడుపై మంచి సాధించిన విజయాన్ని చాటారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ఒకరికొకరు జమ్మి (బంగారం) పత్రాలను పంచుకొని అలాయ్, బలాయ్ ఇచ్చుకుంటూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన డీజేల వద్ద మహిళలు, యువతలు, చిన్నారులు బతుకమ్మ కోలాటం ఆటలు ఆడి సందడి చేశారు. పలువురు పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు, నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో దుర్గామాతకు ప్రత్యేక పూజలు.. నిమజ్జనం

### నిమజ్జనానికి తరలివెళ్లిన దుర్గామాత



**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** చిట్యాల మండల వ్యాప్తంగా దేవి నవరాత్రోత్సవాలు ముగిసాయి. అమ్మవారి నవరాత్రి పూజలు ఘనంగా నిర్వహించారు. విశేష పూజలు, నైవేద్యాలు, అన్నదానాలు చేశారు. ఉత్సవ మండపాలతో పాటు వివిధ ఆలయాల్లో అమ్మవారు నిత్యం విభిన్న అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శనివారం దసరా రోజున మండపాల్లో ఆలయాల్లో శమీ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.

**పారిజాత నర్సింహాగౌడ్‌ను సన్మానించిన కమిటీ సభ్యులు :**

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహం గత తొమ్మిది రోజులుగా భక్తుల నిత్యపూజలందుకొని ఆదివారం నిమజ్జనానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా విగ్రహదాత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అంతటి పారిజాత నర్సింహగౌడ్ అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు విగ్రహదాత పారిజాత నర్సింహగౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీసభ్యులు,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మతల్లికి వెండి మకరతోరణం బహుకరణ

**చిట్యాల రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్స వాలు శనివారంతో ముగిసాయి. చివరి రోజు అమ్మవారి శ్రీ రాజరాజేశ్వరి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనిమిచ్చారు. అర్చక గురుస్వామి భీష్మాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి దేవాలయంలో కొలువైన ఎల్లమ్మతల్లికి అదే గ్రామానికి చెందిన దాసోజు వెంకటచారి దంపతులు “వెండి మఖర తోరణం” సమర్పించారు. దాతలు మకర తోరణాన్ని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డితో కలిసి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి, ఎల్లమ్మతల్లికి అమర్చారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆలయం లోని గర్భగుడిలో మూల విరాట్ శిలా విగ్రహాన్ని గ్రామానికి చెందిన చింతపల్లి కృష్ణయ్య ఏర్పాటు చేయగా, గ్రామ మాజీ సర్పంచ్ బుర్రి రవీందర్‌రెడ్డి, లెంకల శ్రీనుల సహకారంతో ఉత్సవ కార్యక్రమాలు నిర్వ హించినట్లు ఆయన పేర్కొ న్నారు. ఉత్సవాలు విజయవంతం అయ్యేం దుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అర్చకులకు ఘనసన్మానం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



నవరాత్రులు అమ్మవారి పూజలను శస్త్రోక్తంగా నిర్వహించిన పూజలను సఫలం చేసిన అర్చకులు ఉత్తరపల్లి నరసింహాచార్యులకు దేవి నవరాత్రి ఉత్సవ కమిటి సభ్యులు ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బైర బోయిన గోపాలకృష్ణ, జెట్టి రాఘవేంద్ర, మెరుగు మహేష్, జెట్టి శ్రీశైలం, బైరబోయిన బాలరాజు, మత్స్యగిరి, ప్రవీణ్ , వాసు, వీరనేని శ్రీకాంత్, మల్లి కార్జున, ఉయ్యాల రమేష్, అశోక్, శ్రీశైల ం, నరేందర్, విజయ్, అజయ్,లింగస్వామి,విఘ్నేష్‌మరియుమహిళా భక్తులు, భక్తులు పాల్గొన్నారు.

## వేలంపాటలో లడ్డూ కైవసం చేసుకున్న భక్తులు

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

స్థానిక వాసవి భవన్‌లో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహించబడినవి.శనివారం శమీ పూజ, దసరా సంబరాల అనంతరం అమ్మవారి పూజా కార్యక్రమాలకు ఉద్వాసన పూజలు నిర్వహించారు.కనకదుర్గ , వాసవీ మాతలకు ధరింపజేసిన చీరలు మరియు లడ్డూలకు ఆదివారం వేలంపాట నిర్వహించారు.వేలంపాటలో గ్రామానికి చెందిన వ్యాపారస్తులు పల్లెర్ల నాగరాజు నీలిమలు లడ్డూను కైవసం చేసుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు.కార్యక్రమంలో ఉత్సవ నిర్వహణ కమిటి సభ్యులు , స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటుచేయాలి

*అశ్వాపురం,అక్టోబర్13,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని మొండికుంట మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కోరారు.మండలంలో నెల్లిపాక రెవెన్యూ గ్రామం పెద్దదయినందున,గతంలో వీఆర్ఓ వ్యవస్థ వున్నప్పుడు నెల్లిపాక-1, మరియు నెల్లిపాక-2గా ఇద్దరు వీఆర్ఓలు వుండేవాళ్ళని, నెల్లిపాక నాన్ షెడ్యూల్డ్ ప్రాంతమైనందున,ఎక్కువ విస్తీర్ణం కలిగివున్నం దున మొండికుంటను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని తెలిపారు

## సాయిబాబా మృతి పట్ల సంతాపం

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*

మానవహక్కుల కార్యకర్త, ఢిల్లీ యునివర్సిటీ మాజి ప్రొఫెసర్ సాయి బాబాను పదేళ్ళ పాటు తప్పుడు అభియోగాలపై జైల్లో నిర్భంధించిన నిరంకుశ మతోన్మాద బిజెపి పాలన వల్లే సంపూర్ణ వికలాంగుడైన ప్రొ.సాయి బాబా అకాల మరణం చెందారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) మండల కమిటి కార్యదర్శి దండు రవి అన్నారు.ప్రొ.సాయిబాబా అకాల మరణం పట్ల కమిటి సభ్యులు సంతాపం వ్యక్తం చేస్తూ మాట్లాడారు.అక్టోబర్ 12న నిమ్స్‌లో తుది శ్వాస విడిచిన ఆయన మరణం పట్ల ప్రగాఢ సాతాపాన్ని ప్రకటిస్తూ ఆయన మరణం దేశానికే తీరని లోటని అన్నారు.ఆరోగ్యం పూర్తిగా క్షీణించినప్పటికీ కొంచెం కూడా కనికరం లేని మోడీ ప్రభుత్వం తరువాత నిర్దోషి అని తీర్పు నివ్వడం వల్ల చెడిన ఆయన ఆరోగ్యం మెరుగుపడకపోగా ప్రాణాలే కోల్పవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.సమత సమాజం కోసం ఆయన కన్న కలలను సాకారం చేయడానికి నేటి తరం కృషిచేయడం ద్వారా ఆయన ఆశయాలు నెరవేర్చాలని కమిటి పేర్కొన్నది.ఈ సందర్భంఆ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

## వేదపండితులకు ఘన సన్మానం


*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని స్థానిక వాసవీ భవన్‌లో గత పది రోజులుగా కనదుర్గ, వాసవీ మాత అమ్మవార్ల నవరాత్రి ఉత్సవాలను శాస్త్రోక్తంగా వేదమంత్రోచ్ఛరణలతో నియమ నిష్ఠలతో అమ్మవార్ల పూజాది కార్యక్రమాలను నిర్వ హించిన అర్చకులకు మండల కేంద్రానికి చెందిన సంతోష్ లికితలు శాలువాలతు మరియు పట్టు వస్త్రాలతో ఘనంగా సన్మానించి ఆశీస్సులు పొందారు.ఎంతో నియమ నిష్ఠలతో భవానీ మాలాధరులకు దీక్షా సమయంలో పాటించవలసిన నియమాలను ఆచరించేలా చేస్తూ ఇద్దరు అమ్మవార్లకు పూజలు నిర వ్హహించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే

*నార్కట్‌పల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త*



మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన కొడిదల నరసింహ భార్య సక్కుబాయమ్మ ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు జిల్లా నాయకులు నీరుడు అశోక్ రెడ్డి ద్వారా ఆరువేల రైపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నడిగోటి శేఖర్, ముక్కాముల నాగరాజు, సింగం నరసింహ, శివరాత్రి మైపాల్,రూపాణి రాములు, ముప్పిడి శంకర్, దాసోజు నరసింహ చారి, ముక్కాముల సైదులు, జక్కలి రవి, మదరబోయిన సాయి, సింగం లక్ష్మయ్య, మాదగోని శ్రీను, నరేష్, జక్కలి గణేష్, జక్కలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో వైభవంగా దసరా వేడుకలు

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం వైభవంగా దసరా, దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో 9 రోజులుగా దేవీ నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ప్రతి రోజూ వివిధ రూపాలలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. 9వ రోజు శ్రీ మహాలక్ష్మి రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారిని అలంకరించారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం స్వామివారికి మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం గావించారు. అమ్మవారికి శ్రీ సూక్తం, శ్రీ దుర్గా సూక్తం ద్వారా లలితా సహస్ర నామ అష్టోత్తర సహిత పూజలు చేశారు. దసరా వేడుకల్లో భాగంగా ఉదయం ఆలయంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఆయుధ పూజ అనంతరం భక్తులకు స్వామివారి దర్శన ప్రవేశం కల్పించారు. అనంతరం 10గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి చేశారు. ఉదయం మహాలక్ష్మి ఆలయం, జంబి గద్దె వద్ద జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం శ్రీ రాజరాజేశ్వరుడు, పార్వతి దేవి, అనంతపద్మ నాభ స్వామిలకు ఆలయంలో షమీ పూజ గావించారు. ఆలయంలో నిత్య పూజలు, అభిషేకాలు, రాత్రి జరిపిన నిషి పూజతో నవరాత్రులు ముగిశాయి. ఉత్సవ మూర్తులను పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. దసరా సందర్భంగా భక్తులు, పట్టణ ప్రజలు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. వాహనాలకు వాహన పూజ జరిపించుకున్నారు. స్వామివారి ఊరేగింపు వేడుకలల రాజకీయ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత నిమజ్జనం

### - ఆకట్టుకున్న మహిళల కోలాటాలు

చందుర్తి, ప్రభాతవార్త.



దేవీ నవరాత్రుత్సవాల సందర్భంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గా మాత ఆదివారం రాత్రి డిజె సౌండ్స్, మహిళల కోలాటాలు, యువకుల నృత్యాల మధ్య ఘనంగా నిమజ్జనం జరిగింది. మండలంలో బండపల్లి, చందుర్తి, జోగాపూర్, మల్యాల, లింగంపేట, నర్సింగాపూర్, మర్రిగడ్డ, ఎన్గల్ తదితర గ్రామాల్లో దుర్గామాతలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నవరాత్రుత్సవాల అనంతరం అమ్మవారిని గ్రామంలో ప్రధాన వీధుల గుండా ఊరేగించి, రాత్రి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. దుర్గామాత ఊరేగింపుతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## చార్వాక బుద్ధ విహార్ ఆధ్వర్యంలో అశోక విజయ దశమి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో చార్వాక బుద్ధ విహార్ ఆధ్వర్యంలో అశోక విజయ దశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం లింగంపేట గ్రామంలోని బుద్ధ విహార్‌లో ఏర్పాటు చేసిన పంచశీల జెండాను ఫౌండేషన్ చైర్మన్ దప్పుల అశోక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విజయ దశమి ఆవిర్భావ వివరణ, గౌతమ బుద్ధు ఆలోచన బుద్ధం, ధర్మం, సంఘం పరిణామ క్రమాన్ని వివరించారు. అనంతరం దుర్గామాతలు బుద్ధ వందనం, త్రి రత్నాలు, పంచశీలాలు పఠించారు. ఈ కార్యక్రమంలో చార్వాక ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పుచ్చిడి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ దప్పుల లక్ష్మి, బుద్ధిష్ట్ ఉపవాసకులు కొమ్ము రమేష్, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రుద్రంగి మండల కేంద్రంలోని వారి స్వగృహంలో వారి తల్లిదండ్రులకు జమ్మి పెట్టి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ఆలయంలోప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

వేములవాడ, ప్రభాతవార్త.



ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయుధ పూజ, వాహన పూజలలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జమ్మి చెట్టుకు పూజలు

వేములవాడ, ప్రభాతవార్త.

దసరా పండుగను పురస్కరించుకొని బిఆర్ఎస్ వేములవాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మహాలక్ష్మి వీధిలో జమ్మి చెట్టుకు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు పాల్గొన్నారు. ఈసందర్భంగా జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా విజయ దశమి పండుగను జరుపుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వేములవాడ ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో నిర్వహించిన ఎడ్ల బండ్ల ర్యాలీలో బిఆర్ శ్రీస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్ మారం కుమార్ , కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పొలాస నరేందర్, మాదాడి గజానంద రావు తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## చందుర్తిలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 1992-93 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 30 సంవత్సరాల క్రితం చదివిన పాఠశాలలో కలిసిన పూర్వ విద్యార్థుల అనుభూతికి అవధులు లేకుండా పోయిందని, ఈ సందర్భంగా విద్యను బోధించిన గురువులు దండి శంకరయ్య, సుధాకర్, లింగారెడ్డి, రఘుపతి రావు, ప్రభాకర్, ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థుల శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు లింగాల లింగయ్య, ఎడ్ల కిషన్, అనిల్ రావు, హైమద్, ఏసు, సుంకి శ్రీనివాస్, గంగాధర్, కటకం రాజేశం, ముస్కు మల్లారెడ్డి, రావూఫ్ తదితరులున్నారు.

## చందుర్తి మండలంలో ఘనంగా దసరా వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించే విజయ దశమి వేడుకలు చందుర్తి మండలంలో శనివారం ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు దసరా పర్వదినాన్ని ఉత్సాహపూరిత వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొంది. ఉదయాన్నే వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధల కుల వృత్తుల వారు, పోలీసులు శాస్త్రోక్తంగా ఆయుధ పూజ నిర్వహించారు. గ్రామ శివారు ప్రాంగణంలో జమ్మిచెట్టు ఏర్పాటు చేసి పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిత్రులు, శ్రేయోభిలాషులు జమ్మి ఆకు పంచుకొని ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సాయంత్రం చెరువు గట్లకు, వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి పాలపిట్ట దర్శనం చేసుకున్నారు. బండపల్లి గ్రామ పురవీధుల గుండా వెంకటేశ్వర స్వామి వారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో రాత్రి రావణ వధ కార్యక్రమం చేపట్టారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు, యువకులున్నారు.

## చందుర్తిలో పల్లకి సేవ

చందుర్తి, ప్రభాతవార్త.

దసరా పండుగను పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో శ్రీ సీతారామచంద్రస్వామి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజున స్వామి వారి పల్లకి సేవలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు స్వామివారి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగల విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, ఎఎస్ఐ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# వాడవాడన దుర్గమ్మ ఆశీస్సులు పొందిన భక్తులు

**-ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధించుకుందాం**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని వివిధ గ్రామాలలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల ముగింపు రోజున భక్తులు పలు గ్రామాలలో నాయకులు, ప్రజలు దుర్గాదేవి ని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దుర్గాదేవిని రథల పైన భక్తులు ప్రధాన రహదారుల వెంట శోభాయమంగా ఊరేగింపు బయలుదేరిన దుర్గామాత దర్శనం వాడవాడలా భక్తులు ఆ తల్లిని దర్శించుకోని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దుర్గామాత విగ్రహాలను నిమజ్జనం చేశారు. అదే విధంగా పోత్కపల్లి గ్రామంలో దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ నాయకత్వంలో ఉద్యమకారుల అందరికి న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని, రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మాజీ జిల్లా డైరెక్టర్ కందుల సదాశివ, ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, వెంకట రెడ్డి, రవీందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, మేకల శ్రీనివాస్, ఉప్పల సదయ్య, ఉడుత రాజయ్య, తోగల మల్లయ్య, ఉసుకమల్ల శ్రీనివాస్, భాను, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కి మద్దతు ధర రూ. 7500 చెల్లించాలి

**- లైసెన్స్ లేని పత్తి వ్యాపారుల దోపిడిని అరికట్టాలి**

**- బోయినిపల్లి మండల సిపిఎం పార్టీశాఖ డిమాండ్**

బోయినిపల్లి, ప్రభాత వార్త:

పత్తి కి మద్దతు ధర రూ. 7500 చెల్లించాలని బోయినిపల్లి మండల సిపిఎం పార్టీశాఖ డిమాండ్ చేశారు. బోయినిపల్లి మండలం నీలోజుపల్లి గ్రామ రైతులతో పత్రిక సమావేశం సందర్భంగా కలిసి మాట్లాడుతూ.... ఆరుగాలం శ్రమించిన పత్తి రైతుకు ఈ సంవత్సరం కాలం సరిగ్గా సహకరించక ఎకరానా ఎనిమిది క్వింటాళ్ళు కూడా పత్తి వచ్చే పరిస్థితి లేని సందర్భంలో రైతులను గ్రామాల్లో లైసెన్స్ లేని పత్తి వ్యాపారస్తులు తక్కువ ధరకు కొనుగోలు చేసి రైతులను తీవ్రంగా నష్టపరుస్తున్నారని, అలాగే రైతులు పత్తి మిల్లులోకి తీసుకుపోయిన కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర 7500 ఏదైతే ఉందో మిల్లులో రైతులకు ఆ ధర అమలు కావడం లేదని, మరి ఒక పక్క కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర క్వింటాల్ కు 7500 ప్రకటించినప్పటికి మిల్లుల్లో అమలు కావడం లేదని అన్నారు. పత్తిమిల్లు వ్యాపారస్తులు 6000 రూపాయలకే క్వింటాల్ కు ధర నిర్ణయించి అడ్డగోలు దోచుకుంటున్న కూడా ఈ ప్రభుత్వం స్పందించని పరిస్థితి అని, ఇప్పటికైనా ప్రభుత్వ అధికార యంత్రాంగం, కలెక్టర్ చొరవ తీసుకోని పత్తి మిల్లు యజమానులతో చర్చలు జరిపి రైతులకు మద్దతు ధర వచ్చే విధంగా అలాగే గ్రామాలలో లైసెన్స్ లేని పత్తి వ్యాపారులను దోపిడి అరికట్టాలని సిపిఎం పార్టీ పక్షాన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ ను కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున



రైతులతో కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు కూడా వెనుకడుగు వేయమని హెచ్చరిస్తూ రైతులకు తగు న్యాయం జరిగేలా మద్దతు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురిజాల శ్రీధర్, నీలోజుపల్లి గ్రామ రైతులు సింగిరెడ్డి శంకర్, ఎర్ర నాగరాజు, కదుదుల రవి, అనుమూల రవి, ఆవుల రాములు, గుడేటి వెంకట్ రెడ్డి, అనుముల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాప్ ను ప్రారంభించిన ప్రేమ్ సాగర్ రెడ్డి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో సంజయ్ మెడికల్ జనరల్ స్టోర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రేమ్ సాగర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి మెడికల్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ డైరెక్టర్ రాపర్తి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు రాహుల్, సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి సూత్రాల స్వామి, సూత్రాల రవి, ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్లు మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సర్వర్, బిక్షపతి, కృష్ణ, శంకర్, శ్రీపతి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాత సమ్మయ్య సంస్మరణ సభ

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల గ్రామానికి చెందిన నేత్రదాత ముద్దసాని సంస్మరణ సభను వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో జరిపి వచ్చిన బంధుమిత్రులకు నేత్ర, అవయవ, శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి రాజమ్మ, భార్య స్వరూప కు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బోడకుంట శంకర్, బుద్దే ప్రభాకర్, తీర్థాల కుమార్, బుద్దే మొగిళి, క్యాతం మల్లేశం పాల్గొన్నారు.

## ఉదయ్‌చందర్ మృతి పార్టీకి తీరని లోటు

మహబూబాబాద్, అక్టోబర్13, ప్రభాతవార్త:

కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్ మృతి పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం వారి దశదినకర్మకు హాజరైన మంత్రి ఉదయ్‌చందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఉదయ్‌చందర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా వారు చేసిన సేవలు ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయన్నారు. మంత్రి వెంట ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ రాంచందర్‌నాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, గంధ్ర సత్యనారాయణ రావు, ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, సూర్నపు సోమయ్య, దస్రునాయక్, బండి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

నల్లబెల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతిలో చదువుతున్న కర్ర గురుపురాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా తరుపున 14 సంవత్సరాల విభాగంలోని క్రికెట్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత తెలిపారు. విద్యార్థులు పాఠనయంశాలతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. విద్యార్థిని, వ్యాయామ ఉపాధ్యాయుడు కొడెపాక శంకరయ్యని అభినందించారు. ఈ నెల 14వ తేది నుండి 17వ తేది వరకు గద్వాల జిల్లా కేంద్రంలో జరిగే ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో తమ విద్యార్థి పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు.

# మంథని వార్త



## రోడ్డు ప్రమాద బాధితునికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన గాజర్ల హరీష్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, ఆదివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ బాధితున్ని ఆదివారం పరామర్శించారు. ప్రస్తుత పరిస్థితిని ఆరా తీసి, మెరుగైన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ఆయన డాక్టర్లను కోరారు. ఆయన వెంట అడవీ శ్రీరాంపూర్ మాజీ ఎంపిటిసి దొడ్డ గీతారాణి ఉన్నారు.

## వైభవంగా శ్రీ దుర్గాదేవి శోభయాత్ర

**-కోలాటాలు.డ్యాన్సులతో యువత సందడి**

రామగిరి-ప్రభాతవార్త



దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని ఆలయకమిటి,భక్తులు ఆదివారం సాయంత్రం సాంప్రదాయంగా మంథని లోని గంగా ఒడికి సాగనంపారు.మండల వ్యాప్తంగా నిర్వహించిన శోభయాత్రలో అమ్మవారి డీజే పాటలు,యువతీ యువకుల నృత్యాలు,కోలాటాలు ఆకట్టుకున్నాయి.అంతకు ముందు అమ్మవారి చీరెలు,కల్పాలు,ఆభరణాలు,తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న ఇతర వస్తువులు వేలం వేయగా భక్తులు పోటీ పడ్డారు.నాగేపల్లి లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయం వద్ద ప్రతిష్ఠించిన శ్రీ దుర్గాదేవి అమ్మవారికి భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నవరాత్రులు పూజా కార్యక్రమాలు జరిపించి ఆదివారం సాయంత్రం నుండి రాత్రి వరకు భక్తులు,జన సందోహం నడుమ మహిళల ఆటపాటలతో.డప్పు చప్పుళ్లతో.ప్రత్యేక లైటింగ్ సిస్టంతో దుర్గాదేవి అమ్మవారి దివ్య శోభయాత్రను అంగరంగ వైభవంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండవేణ ఓదెలు,ఆలయ కమిటి ఛైర్మన్ వేగోళపు శ్రీనివాస్ మరియు కమిటి సభ్యులు గద్దల శంకర్,వేగోళపు కాంత్,కొండవేణ ప్రభాకర్,గండి సత్యనారాయణ,మాచీడి లచ్చన్న, సుధాకర్, అనిల్,గ్రామంలోని భక్తులు,మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## శాసన మండలి ప్రతిపక్ష నేతకు శుభాకాంక్షలు

పోచమ్మమైదాన్ కార్పొరేషన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త

శాసన మండలి ప్రతిపక్ష నేతగా ఆదివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన సిరికొండ మధుసూదనాచారికి వరంగల్ తూర్పు మాజీ ఎంఎల్‌ఏ నన్నపునేని నరేందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లో మధుసూదనాచారిని మర్యాదపూరకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు విజయదశమి సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ఎస్కు, రాష్ట్ర నేతలకు, ఎమ్మెల్యేలకు, మాజీ మంత్రులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్‌రావును ఆయన నివాసంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా, జాతీయజెండావిష్కరణ సంబురాలు

## - దేశంలో ఎక్కడ లేని విధంగా దసరానాడు జాతీయజెండా ఆవిష్కరణ ఓప్రత్యేకత

## -మేజర్ గ్రామపంచాయితీ ప్రత్యేకఅధికారి ఎంపిడిఓ మంగమ్మ చేతులమీదుగా

*గార్ల, అక్టోబర్12 (ప్రభాతవార్త):*
జాతీయభావాన్ని, జాతి మత సమైక్యాన్ని, దేశభక్తిని మననం చేసుకుంటు అందుకు చిహ్నంగా ప్రతియేటా విజయ దశమినాడు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, ప్రముఖులు, అన్నిపార్టీల నాయకుల సమక్షంలో ఆనవాయితీగా వస్తున్న జాతీయ పతాక ఆవిష్కరణ, దసరా వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విజయ దశమినాడు దేశంలో ఎక్కడా జాతీయ జెండాను ఎగురవేసే ఆనవాయితీ లేని సాంప్రదాయం గార్లలో నవాబుల కాలంనుండి ఆనవాయితీగా వస్తున్న జెండావిష్కరణ నేటికి అమలుచేస్తు నాడు నవాబుల కాలంలో నవాబు ఏవిధంగా జెండా ఆవిష్కరణ నిర్వహించాడో అదే రీతిలో నిర్వహించడం జరుగుతుంది. సర్పంచుల కాలం ముగియడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామపంచాయితీల పాలన ప్రత్యేక అధికారులు నిర్వహించడం జరుగుతున్నందున శనివారం మండల అభివృద్ధి అధికారి ఎం.మంగమ్మ పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, సిబ్బందితో కలిసి కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని నిర్వహణ చేపట్టారు. తొలుత ఎంపిడిఓ మంగమ్మ గ్రామపంచాయితీ కార్యాలయం నుండి మాజీ సర్పంచులు అజ్మీర బన్సిలాల్, గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రముఖులు, సిబ్బంది, వివిధపార్టీల నాయకులతో కలిసి జాతీయజెండాను చేతభూని పురవీధుల గుండా మేళతాళాలు, టాపాసుల మోతల నడుమ ప్రధాన పురవీధులలో ప్రదర్శనగా గాంధిపార్కు చేరుకొని గాంధి కస్తూరిబాగాంధి,లకు పూలమాలు వేసి, అచట నుండి బొడ్రాయి వద్ద కొబ్బరి కాయలు కొట్టి, అచ్చటి నుండి జెండా బజారులోని మసీదుసెంటర్‌కు చేరుకొని మసీదుకు ఎదురుగా పూలతో అలంకరించిన జెండా గద్దెవద్ద ఆమే ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనవాయితీ ప్రకారం 5కొబ్బరికాయలు కొట్టి అనంతరం జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఈసందర్బంగా ఎంపిడిఓ, మాజీసర్పంచులు, ప్రముఖులు వజ్రం నాగేశ్వరావు,లు మాట్లాడుతు జెండా ఆవిష్కరణానికి సంబంధిత కారణాలు, బిన్నత్వంలో ఏకత్వంలాగ హిందు, ముస్లీంలు సహోదరులుగా కలిసి జీవిస్తు జాతి, మతసమైక్యాన్ని చాటుతున్నారని వివరించారు. అచటి నుండి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు, తదుపరి తూర్పు ఆంజనేయస్వామి ఆలయంలో వేదపండితుల వేదమంత్రాలతో ఘనంగా జమ్మిచెట్టువద్ద శమీపూజలు భక్తిశ్రద్దలతో నిర్వహించి అచటి నుండి ఊరుచివరన తెలంగాణ రాష్ట్ర పక్షి పాలపిట్టను ప్రజలతో పాటు దర్శించుకున్నారు. ఇదంతా యేండ్ల తరబడి ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయం. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కిషన్‌నాయక్, వివిధ పార్టిల నాయకులు కందునూరి శ్రీనివాస్, హతిరాంనాయక్, కందునూరి ఈశ్వరలింగం, పానుగంటి రాధాకృష్ణ, జంపాల వెంకన్న, తాళ్ళపల్లి కృష్ణగౌడ్, వజ్రం నాగేశ్వరావు, జంపాల విశ్వ, గిన్నారపు మురళి తారక రామారావు, నాగరాజు, అజ్మీర వెంకన్న, తోడేటి శ్రీనివాస్, బిల్‌కలెక్టర్, సిబ్బంది దాను, కిషోర్, కలీం, రమేష్, సుధాకర్, ఆకారపుశ్రీను, కిషోర్, రాజు, ఫైజాద్, పోలీస్ సిబ్బంది, ప్రముఖులు, కందునూరి ఉపేందర్, టిటిడి దేవస్థాన ప్రచారమండలి కమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్, చిలకనర్సయ్య, వేషమల్ల రాజశేఖర్, అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు, లక్ష్మీ, గ్రామ ప్రజలు, ప్రముఖులు, యువత, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




# లక్ష్మీదేవిపేటలో ఘనంగా దసరా వేడుకలు

*వెంకటాపూర్, అక్టోబర్ 13, (ప్రభాతవార్త :*
మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో దసరా పండుగ వేడుకలు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి, ప్రముఖ వ్యాపారి రేపాల సత్యనారాయణ ల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మధ్యాహ్నం నుండే గ్రామానికి చెందిన బొడ్రాయి వద్ద మాజీ సర్పంచ్ స్వయంగా తానే పారతో బొడ్రాయి చుట్టూ గడ్డి చెక్కి శుభ్రం చేశారు. గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారి రేపాల సత్యనారాయణ బొడ్రాయి వద్ద దసరా వేడుకలకు కావాల్సిన అమ్మవారి అలంకణకు చీరలు సమర్పించి, దానికి కావాల్సిన పూజా సామాగ్రిని అందజేశారు. ముదిరాజ్ కుల పెద్ద మనిషి, సింగిల్ విండో డైరెక్టర్ ఎంబటి సదయ్య ఇంటి వద్ద నుండి సోరకాయి, జొన్న కర్రలను డప్పు చప్పుళ్ళ మధ్య బొడ్రాయి వద్దకు తీసుకు వచ్చి దసరా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క పీఆర్వో బొమ్మ కంటి రమేష్, నాయకులు బండ్ల రాజయ్య, గట్టు శంకర్, బీరెల్లి మనోజ్, కొత్తపల్లి ఆనందం, వడ్ల తిరుపతి, చిలుక కొమురయ్య, తండ రమేష్, పత్రి దశరథం, గొర్రె గట్టయ్య, మెడికల్ షాపు రమేష్, చిర్ర వీరస్వామి, కొమురవెల్లి కోటి, బైరి సంతోష్, చంద్రగిరి రాజయ్య, కలాం ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ. సర్వర్ అహ్మద్, పెండ్యాల సలేంద్రం, గ్రామానికి చెందిన యువకులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెంకటాపూర్ ఎస్ఐ జక్కుల సతీష్, పీఎస్సై మహేశ్, హెడ్ కానిస్టేబుల్ బాలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**లక్ష్మీదేవిపేటలో కొద్దిసేపు ఉద్రిక్తత...**
**అర్ధగంట పాటు ఆలస్యంగా దసరా పూజా...**

లక్ష్మీదేవిపేట గ్రామంలో దసరా వేడుకలు సుమారు అరగంట ఆలస్యంగా జరిగాయి. వేడుకల్లో డప్పు చప్పుళ్ల లేకుండా ఎలా వేడుకలు నిర్వహిస్తారని గ్రామానికి చెందిన కొంత మంది దళిత యువకులు మాజీ సర్పంచ్ గట్టు కుమారస్వామిని ప్రశ్నించడంతో వారి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. దీనితో పోలీసులు వచ్చారు. సుమారు అరగంట పాటు దసరా పూజా కార్యక్రమాలు ఆలస్యంగా జరిగాయి. గ్రామానికి చెందిన మంత్రి సీతక్క పీఆర్వో బొమ్మకంటి రమేష్, ఉపాధ్యాయులు పసుల సారయ్య, హెడ్ కానిస్టేబుల్ బాలయ్యలు చొరవ తీసుకొని డప్పు వాయిద్య కారులతో మాట్లాడి వారు వచ్చి పాల్గొనేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం అందరు కలిసి ముదిరాజ్ పెద్దమనిషి ఎంబటి సదయ్య ఇంటికి వెళ్లి పూజలు నిర్వహించి డప్పు చప్పుళ్ల మధ్యవారిని తీసుకువచ్చి దసరా కార్యక్రమాలు జరుపుకున్నారు.



## జనగామ పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా ఆయుధ పూజ

*జనగామ టౌన్, అక్టోబరు 13 (ప్రభాతవార్త :*
దసరా పండుగను పురస్కరించుకుని జనగామ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఘనంగా ఆయుధ పూజను నిర్వహించారు. జనగామ సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధపూజకు ముఖ్య అతిథిగా డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి హాజరై ఆయుధాలకు ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం శమీ వృక్షం పోలీస్ అధికారులు, సిబ్బందికి శమీవృక్షపత్రాలు, మిఠాయిలను అందచేసి దసర పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ చెడుపై మంచి విజయం సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి పండుగను నిర్వహించుకుంటున్నామని, సమాజంలో చెడు పారద్రోలేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రతీ ఒక్కరూ తాము తలపెట్టిన పనులను విజయవంతంగా పూర్తిచేయాలని ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాజేష్‌కుమార్, చెన్నకేశవులు, శ్వేత, స్టేషన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

*నర్సంపేట, అక్టోబర్ 13, (ప్రభాతవార్త*
అక్టోబర్ 20న నర్సంపేటలో జరిగే అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘ అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ పిలుపునిచ్చారు. కళ కళ కోసం కాదని అది ముమ్మాటికి ప్రజల హక్కుల కోసం గొంతెత్తి ప్రజలను చైతన్యవంతం చేసిన పాటది ఆటది అని ప్రజాకళలు ప్రజా సంస్కృతి నశించిపోతుందని వీటి స్థానంలో పెట్టుబడుదారులు సామ్రాజ్యవాదులు ప్రేరేపిస్తున్నటువంటి సామ్రాజ్యవాద విష సంస్కృతి ప్రజల యెదలలో నాట్యం చేస్తుందని ఆహ్వాన సంఘ




అధ్యక్షులు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.జగదీశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట పట్టణంలోని పాకాల రోడ్డు సర్కిల్లో యుద్ధ వీరుడు సర్వాయి పాపన్న విగ్రహం ముందు అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్ పోస్టర్ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ ఆహ్వాన సంఘ అధ్యక్షుడు డా.జగదీశ్వర్ మాట్లాడుతూ పాలకులు ప్రజల సంస్కృతిని ప్రజా సాహిత్యాన్ని అభివృద్ధి చేయకుండా సామ్రాజ్యవాద సంస్కృతిని సాహిత్యాన్ని దేశంలో ఉన్న యువతి యువకుల యెదలపై బలవంతంగా

రుద్దుతున్నారని అనేక మంది విద్యార్థులు యువకులు ఈ విష సంస్కృతి లోనై అనేక మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నటువంటి చరిత్ర నేడు ఉనననదని పాలకులకు కావాల్సింది కూడా అదే అని వారు చేస్తున్న దోపిడి విధానాలను ప్రశ్నించకుండా ఉండడం కోసం వారు దేనికైనా సిద్ధపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు సాంబరాతి మల్లేశం, బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట డివిజన్ అధ్యక్షులు సోల్తి సారయ్య, తెలంగాణ జనసమితి నాయకులు సాయికుమార్, సిపిఎం న్యూడెమాక్రసీ డివిజన్ కార్యదర్శి రాజేందర్, అరుణోదయ సాంస్కృతిక సమైక్య జిల్లా కన్వీనర్ ఇట్టబోయిన రవి, అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు గట్టి కృష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు భోగి సారంగపాణి, పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కారనయదర్శి పూలక్క, సాంబన్న, ఆకుతోట రాజు, రవి, రమేష్, పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా దసరా పర్వదిన వేడుకలు

## -కన్నులవిందుగా తారాజువ్వలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన దసరా పర్వదిన వేడుకలను శనివారం జనగామ జిల్లాప్రజలు ఉత్సాహ పూరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్బంగా ప్రీ ఇంటి గుమ్మాలు బంతాపూలు, మామిడాకు తోరణాలు కట్టి అలంకరించగా, ఆలయాలలో వాహనాలకు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వాడ వాడన పెద్దలు పురోహితుల సమక్షంలో జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించి ఒకరినొకరు జమ్మి పంచకుని అలైబలై తీసుకుంటు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా జనగామ జిల్లా పోలీస్‌స్టేషన్‌లో దసరా పండుగ సందర్బంగా ఆయుధ పూజ నిర్వహించారు. సీఐ దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయుధ పూజకు జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పార్థసారథి, ఎస్ఐలు రాజేష్‌కుమార్, చెన్నకేశవులు, శ్వేత పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా బతుకమ్మ కుంటలో నిర్వహించిన దసరా పర్వదినం వేడుకలు హుషారుగా సాగాయి.ఈ సందర్బంగా రావణసుర దహనం కార్యక్రమంలో తారాజువ్వల వెలుతురులో మైదానాలన్నీ మిరుమిట్లు గొలిపాయి. లక్షలమది ప్రజలు పాల్గొని వేడుకలు తిలకించారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే పల్లారాజేశ్వర్‌రెడ్డి పాల్గొని రావణవధను ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, మున్సిపల్ కమిషనర్



# ఘనంగా రాంలీల ఉత్సవం

## - రావణ దహనం

చొప్పదండి ప్రభాతవార్త:
చొప్పదండి పట్టణ కేంద్రంలోని రాంలీల మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన రాంలీల ఉత్సవంలో కరీంనగర్ స్వప్న, ప్రశాంత్, సందీప్, నృత్య బృందాలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. రామబాణాన్ని సంధించడానికై విచ్చేసిన ఆల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మెన్ డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాముడు సర్వ మానవాళికి ఆదర్శ ప్రాయుడని కొడుకుగా, సోదరుడిగా, భర్తగా, మంచి పాలకుడుగా అందరికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన స్వామి రాధ మనోహార్ దాస్ మాట్లాడుతూ మతం మారిన వ్యక్తులు కన్నతల్లిని మోసం చేసినట్లేనని హిందూ ధర్మాన్ని కాపాడుకోనట్లయితే భవిష్యత్తులో ఈ దేశం పరాయి పాలనలోకి వెళుతుందని అన్నారు. ఛత్రపతి శివాజీ, నేతాజీ, అల్లూరి సీతారామరాజు, రాణి రుద్రమ లను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా ఆదిపరాశక్తి రూపం దాల్చి హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. రాంలీల లాంటి కార్యక్రమాలు హిందూ సాంస్కృతి దర్మాన్ని కాపాడుతూ హిందువులో చైతన్యాన్ని పెంపొందించడానికి తోడ్పడుతాయని అన్నారు. అనంతరం రాంలీల మైదానంఅంతా మీరు మిట్లు గొలిపే బాణసంచా వెలుగుల మధ్య రావణ దహన కార్యక్రమం ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు చేపూరి హేమ, కొత్తూరి స్వతంత్రభారతి - నరేష్, మాదూరి శ్రీనివాస్, ఇప్పనపల్లి విజయలక్ష్మి - సాంబయ్య, ఎస్ఆర్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ కల్వకుంట్ల రామకృష్ణ, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు పడకంటి కృష్ణ, వి.హి.ప వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, రాంలీల ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేష్, రాంలీల ఉత్సవ సమితి కో కన్వీనర్ మెలుమురి రమేష్, హిందు ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, నాయకులు బత్తిని ప్రశాంత్, దండె లింగన్న, దండె మహేష్, దూస రాము, సిరిపురం శ్రీనివాస్, చీకట్ల లచ్చయ్య, ఇప్పనపల్లి రాజేశం, గుండేటి శివశంకర్, గుండేటి వెంకటరమణ, జిట్ల కుమార్, పుదరి మధు, సంగం నరేష్, రొడ్డవేణి రాజు, అనుకారి సాయిక్రిష్ణ, చల్ల అనూష్, గుర్రం సమర్ రెడ్డి, ఎండి ఆసీఫ్, దండె సత్యనందం, మెలుమురి రాజేశం, బీమనాథుని వరుణ్, జాగిరి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.





## ఈ విజయదశమి.. అందరి కుటుంబాలలో
# వెలుగులు నింపాలి.. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
తెలంగాణ గడ్డ.. పండుగలకు, పబ్బాలకు ప్రకృతి ప్రసాదించే సంస్కృతికి ప్రతిబింబమని, బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఎక్కడెక్కడో



సుదూర ప్రాంతాల నుండి పుట్టినిళ్లకు చేరుకుని, నాలుగు రోజుల పాటు ఒకరినొకరు కలుసుకుని, ఆప్యాయతలు, అనురాగాలు పంచుకుంటారని, పాత తీపి జ్ఞాపకాలను నెమరవేసుకుంటారని, ఈ విజయదశమి (దసరా) పండుగ వేడుకలు అందరి కుటుంబాలలో వెలుగులు నింపాలని హుజూరాబాద్ బిఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి హుజూరాబాద్, వీణవంక మండల కేంద్రాలలో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సతీసమేతంగా హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్‌లు ఏర్పాటు చేసిన విజయదశమి ప్రత్యేక పూజల్లో కౌశిక్‌రెడ్డి ఆయన సతీమణి శాలినిరెడ్డి, కూతురు శ్రీనికతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం రావణసురుని నిలువెత్తు విగ్రహానికి రాముని బాణం ఎక్కుపెట్టి ఒక్క ఏటుతో బస్మీపటలం చేసారు. తన స్వగ్రామం వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శమి పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తరతరాలుగా తెలంగాణ ప్రాంతంలో పండుగలను అత్యంత భక్తిశ్రద్ధలతో, సాం ప్రదాయబద్ధంగా జరుపుకుంటారని అనాదిగా వస్తున్న ఆచారమని, చెడును ఎదురించి, బస్మీపటలం చేయడానికి ఈ విజయదశమి పర్వదినం ఒక పవిత్రమైన వేడుక అని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అన్నారు. అనాడు పాండువులు అజ్ఞాత అరణ్యవాసాలకు వెళ్లిపోయేముందు వారి వద్ద ఉన్న ఆయుధాలను జమ్మి చెట్టుపై భద్రపర్చి వనవాసం అయిపోయిన అనంతరం తిరిగివచ్చి, ఆయుధాలను తీసి శుత్రపర్చి దుష్టులను సంహరించడానికి చేసిన విజయపోరాటం ఈ విజయదశమి వేడుకలని కౌశిక్‌రెడ్డి కొనియాడారు. అంతకుముందు హుజూరాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్ దంపతులు ఏర్పాటు చేసిన శమి పూజల్లో పాల్గొని, ఆశేశంగా తరలివచ్చిన పట్టణ ప్రజలకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, మాజీ ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ నేతలు లత శ్రీనివాస్, నీల కుమార్, భానుచందర్‌లతో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## షమీ పూజల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే

పెద్దపల్లి, ప్రభాతవార్త:
పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విజయ దశమి సందర్భంగా నిర్వహించిన షమీ పూజల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు ఈ సందర్భంగా పూజలు



నిర్వహించి, జమ్మి పంచుతూ దసరా శుభాకాంక్షలు తెలిపారు. విజయ దశమి అందరికీ విజయాలు చేకూర్చాలని ఆకాంక్షించారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ప్రభుత్వ అధ్యాపకుల ఆధ్వర్యంలో ఐటిఐ కళాశాల మైదానం, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అమర్ చంద్ కల్యాణ మండపంలో నిర్వహించిన షమీ పూజల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, కమిషనర్ ఆకుల వెంకటేష్, మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, అధికారులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా దసరా వేడుకలు

### ఆయుధ, వాహన పూజల్లో పాలొన్న కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:
కరీంనగర్ కమీషనరేట్‌లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో దసరా పండుగ సందర్భంగా ఆయుధ, వాహన పూజా కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి పల్గొని ఆయుధ, వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమీషనరేట్ ప్రజలకు దసరా పండుగ



శుభాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (శాంతి భద్రతలు) అక్కినారాయణ, ఏసీపీలు విజయ్ కుమార్(సీసీఆర్బి), మాధవి రిజర్వు ఇన్స్పెక్టర్లు రజినీకాంత్, కుమారస్వామి, జానీమియా, శ్రీధర్ రెడ్డి, సిఐలు సృజన్ రెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అఖిలభాతర ఉర్దూ కవి సమ్మేళనం(ముషాయిరా)కు హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:
నగరంలోని ఎస్ఎఫ్ఎస్ గార్డెన్‌లో శనివారం రాత్రి నిర్వహించిన అఖిలభారత ఉర్దూ కవి సమ్మేళనం ముసాయిదా కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముషాయరాలు సమాజానికి మేలు కొలుపుగా దోహదపడతాయన్నారు. సమాజంలో జరుగుతున్న సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ప్రజలను తట్టి లేపేందుకు, సమాజాన్ని చైతన్య పరిచేందుకు ఉర్దూ కవి సమ్మేళనాలు నిర్వహణ అంత్యంత ఆవశ్యకమన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సియాసత్ ఉర్దూ దినపత్రిక ఎడిటర్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ ఆమెర్ అలీఖాన్‌కు శాలువా కప్పి నరేందర్‌రెడ్డి సన్మానించారు. అలాగే ముషాయిరాకు హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డిని నిర్వాహకులు సన్మానించారు.

